

పెట్టుబడిదారులతో ఎంవోయూలు చేసుకుంటున్న మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ అధికారులు



- కోటప్పకొండ అభివృద్ధికి డీపీఆర్ సిద్ధం చేయాలి
- పర్యాటక అభివృద్ధిపై కలెక్టర్ కృతికా శుక్లా సమీక్ష

అమరావతిలో బుద్ధుని విగ్రహం ఆధునికీకరణ

నరసరావుపేట, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): అమరావతిలోని 125 అడుగుల బుద్ధుని విగ్రహాన్ని ఆధునికీకరించనున్నట్లు కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. కోటప్పకొండ అభివృద్ధిపై డీపీఆర్ సిద్ధం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు. క్యాంప్ కార్యాలయంలో శనివారం జిల్లాలోని పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై ఆమె సమీక్షించారు. పర్యాటక ప్రాజెక్టుల స్థితిగతులు, భవిష్యత్తు మౌలిక సదుపాయాలు, వసతుల కల్పనపై చర్చించారు. పర్యాటక శాఖ స్వదేశీ దర్శన్‌లో భాగంగా సాగర్ వద్ద వరల్డ్ క్లాస్ బుద్ధిస్ట్ హెరిటేజ్ సెంటర్, గుత్తికొండ బిలం రహదారి, ఎత్తిపోతల వాటర్ ఫాల్స్ వద్ద జిప్ సైకిల్, జిప్ లైన్ పనులు పురోగతిని తెలుసుకున్నారు. నాగార్జునసాగర్ వద్ద టెంట్ సిటీ, బుద్ధిస్ట్ అకాడమీ, కొండవీడు ఘాట్ రోడ్డు ప్రారంభం వద్ద పర్యాటక వసతి భవనం నిర్మాణానికి అవసరమైన భూమిని కేటాయించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అమరావతి పట్టణంలోని నూనె గుండం చెరువు, కాలచక్ర మ్యూజియం అభివృద్ధికి నిధులు సమీకరణ, వాటిని త్వరితగతిన ఆధునికీకరించి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కోటప్పకొండ అభివృద్ధికి పర్యాటక శాఖ ద్వారా 'సాస్కి' స్కీం నిధులు తీసుకొచ్చేందుకు.. వైద బిలం పర్యాటక అభివృద్ధికి అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ విజయవాడ డివిజనల్ మేనేజర్ చైతన్య, జిల్లా అధికారి నాయుడమ్మ, టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డీఈ శ్రీనివాసరావు, కోటప్పకొండ ఈవో చంద్రశేఖర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

పిల్లల ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యం

- కలెక్టర్ తమీమ్ అన్సారియా

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పాఠశాలల్లో పరిశుభ్రత లేకపోతే ఉపాధ్యాయులకు, అవసరమైతే జిల్లా అధికారులకు విద్యార్థులు ఫిర్యాదు చేయవచ్చని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. పిల్లలు తెలిపే సమస్యలకు అత్యధిక



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ప్రాధాన్యం ఇచ్చి వెంటనే పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. అలాగే ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, సమాజ పరిశుభ్రత పాటించడం ద్వారానే వ్యాధుల నుంచి రక్షణ పొందగలుగుతారని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం గుంటూరు పశ్చిమ మండలంలోని లాల్‌పురం గ్రామంలో జరిగిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో కలెక్టర్ అన్సారియా పాల్గొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటి, చేతుల పరిశుభ్రతను వివరిస్తూ.. విద్యార్థులతో కలిసి చేతులు శుభ్రపరుచుకున్నారు. పరిశుభ్రతపై గ్రామంలో నిర్వహించిన అవగాహ ర్యాలీలో పాల్గొన్నారు. పొడి వ్యర్థాలకు నిత్యావసర సరుకులు అందిస్తున్న స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించారు. గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వయం సహాయక సంఘాల సభ్యులతో నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ అన్సారియా మాట్లాడారు. పరిశుభ్ర మైన నగరాలు, గ్రామాలు సాధన దిశగా ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం ఒక నినాదంతో ఈ కార్యక్రమాలను నిర్వహి స్తోందని తెలిపారు. ఈ సారి వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరి శుభ్రత అనే అంశంతో నగర, గ్రామీణ ప్రాంతాల్లోని విద్యా సంస్థ లు, అంగన్వాడీ కేంద్రాలు, ఆసు పత్రులు, ప్రభుత్వ కార్యాల యాలు, బహిరంగ ప్రాంతాల్లో కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. విజిబుల్ క్లీన్(చూడటానికి శుభ్రం)గా ఉంచేందుకు మండలంలో ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. గుంటూరు రూరల్‌లో లాల్‌పురంను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులతో కలెక్టర్ అన్సారియా స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వి.జ్యోతి బసు, డీపీఓ సాయికుమార్, డీఆర్‌డీఏ పీడీ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ కల్యాణ చక్రవర్తి, ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో బండి శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి కర్నాటి శ్రీనివా సరావు, ఎంపీపీ తోట లక్ష్మికుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యకర జీవనశైలితో మధుమేహం దూరం

- డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): శారీరక అలవాట్లలో మార్పు కారణంగా ఎంతోమంది మధుమేహం వ్యాధి బారిన పడుతున్నారని డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి అన్నారు. నివారణకు ప్రతి ఒక్కరూ మంచి శారీరక శ్రమ కలిగి ఉండాలని సూచించారు. శనివారం నవ్యాంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ ల్యాబొరేటరి ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లక్ష్మీపురంలోని అసోసియేషన్ కార్యాలయం నుంచి గార్డెన్స్ ఎన్టీఆర్ స్టేడియం వరకు మధుమేహంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మంచి ఆరోగ్య శైలిని కలిగి ఉండటం ద్వారా డయాబెటిక్ కాంప్లికేషన్స్ నుంచి విముక్తి పొందవచ్చని ఆమె చెప్పారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరిబాబు, జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, నగర అధ్యక్షుడు వెంకటలక్ష్మణ్, కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న డీఎంహెచ్‌వో తదితరులు

ఆకట్టుకున్న అమరావతి 3డీ మాస్టర్ ప్లాన్



గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో శుక్ర, శనివారం జరిగిన సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో ఏపీ సీఆర్‌డీఏ ఏర్పాటు చేసిన అమరావతి పెవిలియన్ విశేషంగా ఆకట్టు కుంది. ఇందులో అమరావతి 3డీ మాస్టర్‌ప్లాన్, క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు, పెట్టుబడిదారులు, మీడియా, విద్యార్థులు వీటిని.. పెద్ద సంఖ్యలో సందర్శించారు. క్వాంటం వ్యాలీ ద్వారా వచ్చే పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు గురించి తెలుసుకు న్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, మంత్రులు లోకేశ్, నారా యణకు సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవతేజ తదితరులు అమరావతి పెవిలియన్ వద్ద అందుబాటులో ఉండి రాజధాని ప్రత్యేకతల గురించి వివరించారు.

పంచాయతీ పాలన ప్రక్షాళన

పంచాయతీల పాలనను ప్రభుత్వం ప్రక్షాళన చేసింది. పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంది. పాలన విధానంలో మార్పులు తీసుకొచ్చింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు క్లస్టర్ పాలనకు ముగింపు పలికింది. దీని స్థానంలో పంచాయతీలకు గ్రేడ్‌లు కేటాయించింది. ఆదాయం, జనాభా ఆధారంగా ఈ గ్రేడ్‌ల విధానం అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం అధికార సిబ్బందిని కేటాయించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పల్నాడు జిల్లాలో 529, గుంటూరు జిల్లాలో 257, బాపట్ల జిల్లాలో 461 పంచాయతీలకు గ్రేడ్‌లు కేటాయించారు.



అమలులోకి.. గ్రేడింగ్ విధానం

- మున్సిపాలిటీ తరహాలో విభాగాలు
- ఉమ్మడి జిల్లాలో 42 పంచాయతీలకు స్పెషల్ గ్రేడ్
- పంచాయతీ అభివృద్ధి అధికారులుగా కార్యదర్శులు
- మరింత చేరువగా ప్రజలకు సేవలు

(తెనాలి, ఆంధ్రజ్యోతి)

ఇప్పటి వరకు మైనర్, మేజర్ పంచాయతీలు ఉండేవి. కొన్ని మైనర్ పంచాయతీలకు ఒక మేజర్ పంచాయతీని కలిపి క్లస్టర్ పంచాయతీగా చేశారు. ఈ విధానం 2010 నుంచి అమల్లోకి వచ్చింది. క్లస్టర్ పాలన తొలగించి.. గ్రేడింగ్ పాలనను కూటమి ప్రభుత్వం తీసుకొచ్చింది. మూడేళ్ల సరాసరి ఆదాయాన్ని ప్రాతిపదికగా గ్రేడ్‌లు కేటాయించింది. మూడేళ్లలో రూ.కోటి ఆదాయం దాటిన పంచాయతీని స్పెషల్ గ్రేడ్ కింద చేర్చారు. 4 వేల నుంచి 10 వేలలోపు జనాభా ఉండి రూ.50 లక్షల నుంచి రూ.కోటి లోపు ఆదాయం ఉన్న పంచాయతీలను గ్రేడ్ -1 కిందకు తీసుకొచ్చారు. 2 వేల నుంచి 4 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలను ఆదాయంతో సంబం.దం లేకుండా గ్రేడ్ -2, 2 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలను గ్రేడ్ -3 కింద ఎంపిక చేశారు. పంచాయతీల గ్రేడ్‌ల విధానానికి ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. గ్రేడ్‌ల విధానం అమల్లోకి రావడంతో పంచాయతీల్లో సిబ్బంది పెరగడంతో పాటు పల్లె వాసులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

జిల్లా	స్పెషల్‌గ్రేడ్	గ్రేడ్ -1	గ్రేడ్ -2	గ్రేడ్ -3
పల్నాడు	13	169	111	236
బాపట్ల	16	126	102	217
గుంటూరు	13	80	56	108

మున్సిపాలిటీ తరహాలో.. పంచాయతీ విభాగాలు..

మునిసిపాలిటీల తరహాలో గ్రామ పంచాయతీల్లో పలు విభాగాలను ఏర్పాటు చేసి.. వాటి ద్వారా మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురానున్నారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, గ్రామీణ ప్రణాళిక, వీధి లైట్లు, ఇంజనీరింగ్ రెవెన్యూ (మిగతా 7వ పేజీలో)

పంచాయతీ ఖాతాలో.. కాసులు!



పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో రూ.70.04 కోట్లు పంచాయతీల వారీగా బ్యాంకు ఖా తాలకు ప్రభుత్వం జమ చేయనుంది. నిధుల విడుదలతో పంచాయతీల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కలిగింది.

- ఆర్థిక సంఘం నిధులు జమ
- ఉత్తర్వులిచ్చిన పంచాయతీ రాజ్ శాఖ
- ఉమ్మడి జిల్లాలకు రూ.70 కోట్లు

(పొన్నూరు, ఆంధ్రజ్యోతి)

గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం ద్వారా 2025-26 సంవత్సరానికి మొదటి విడత నిధులను గత నెలలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నిధులను పంచాయతీలకు జమ చేస్తున్నట్లు శుక్రవారం పంచాయతీరాజ్ శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది. జనాభా ప్రాతిపదికన పంచాయతీల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాకు రూ.31 కోట్లు, బాపట్ల జిల్లాకు రూ.23 కోట్లు, గుంటూరు జిల్లాకు రూ.16 కోట్లు నిధులు విడుదలయ్యాయి. 60 శాతం టైడ్, 40 శాతం అన్‌టైడ్ నిధులుగా విడుదలయ్యాయి. టైడ్ నిధులను ఓడీఎఫ్ నిర్వహణ, ఇంటింటి నుంచి చెత్త సేకరణ, తాగు నీటి సరఫరా, రహదారులు వంటి పనులకు ఖర్చు చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ఈ నిధులను నిబంధనల మేరకు ఖర్చు చేయాలి. ఇందుకు సంబంధించిన లెక్కలు పక్కాగా ఉండాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో సూచించింది.

నిధుల ఖర్చు ఇలా..


ఆర్థిక సంఘం నిధులు విడుదలైన ప్రతిసారీ పంచాయతీల విద్యుత్ బకాయిలకు కొంత మొత్తాన్ని చెల్లించాలని ప్రభుత్వం ఆదేశిస్తోంది. అదే తరహాలో ఇప్పుడూ అన్‌టైడ్ గ్రాంటు రూ.28.21 కోట్లలో పది శాతం విద్యుత్ బకాయిలకు కచ్చితంగా చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. మరో పది శాతం నిధులను ఎల్ఈడీ వీధి దీపాల నిర్వహణకు, 20 శాతం నిధుల్లో కాంట్రాక్ట్ సిబ్బంది వేతనాలు, కంప్యూటర్ల కొనుగోలు, స్టేషనరీ ఇతర సామగ్రి కొనుగోలు చేసుకునే అవకాశం కల్పించింది. పాఠశాల భవనాల మరమ్మతులు, తాగునీటి వసతి, ఆట స్థలాల అభివృద్ధి వంటి పనులకు ఖర్చు చేసుకోవాలని ప్రభుత్వం సూచించింది. నిధులు విడుదల కావడంతో పంచాయతీల పాలక వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. పంచాయతీలకు ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారుడు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పంచాయతీలను బలోపేతం చేస్తోందన్నారు.

అమరావతిలో మూడు ప్రైమ్ లొకేషన్స్

పిచ్చుకలపాలెం, రాయపూడి, మందడం ఎంపిక

- బహుళ వినియోగ ప్రాజెక్టులు, హై డెన్సిటీ రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్..
- ప్రతిపాదనలను ఆహ్వానించిన ఏపీ సీఆర్‌డీఏ

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో మూడు ప్రైమ్ లొకేషన్స్‌లో బహుళ వినియోగ, హై డెన్సిటీ రెసిడెన్సియల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు చేపట్టాలని సీఆర్‌డీఏ నిర్ణయించింది. ఇందుకు ఏజెన్సీల నుంచి ప్రతిపాదనలను ఆహ్వానించింది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో ఈ మూడు ప్రాజెక్టులను అభివృద్ధి చేయనుంది. పిచ్చుకలపాలెంలో 7.935 ఎకరాల విస్తీర్ణంలో 17.3 లక్షల చదరపు అడుగుల ఏరియాలో మిశ్రమ వినియోగ ప్రాజెక్టు, మందడంలోని 19.72 ఎకరాల విస్తీర్ణంలో 30 లక్షల చదరపు అడుగుల ఏరియాలో హై డెన్సిటీ రెసిడెన్షియల్ డెవలప్‌మెంట్‌ని అభివృద్ధి చేస్తారు. రాయపూడిలో 30.34 ఎకరాల విస్తీర్ణంలో 66 లక్షల చదరపు అడుగుల ఏరియాలో మిశ్రమ వినియోగ ప్రాజెక్టు నిర్మిస్తారు. కృష్ణా నది ఒడ్డున ఉన్న పిచ్చుకలపాలెం, రాయపూడి, మందడం అమరావతి రాజధానిలో ప్రధానమైన ప్రాంతాలుగా ఉన్నాయి. ఈ మూడు ప్రాంతాల్లో కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాజెక్టులకు



అమరావతిలోని ప్రైమ్ లొకేషన్స్

విపరీతమైన డిమాండ్ ఉంటుందని సీఆర్‌డీఏ అంచనా వేస్తోంది. సీఆర్‌డీఏ ఈ ప్రాజెక్టులకు అవసరమైన భూమిని ఉచితంగా ఇస్తుంది. భవన నిర్మాణ అనుమతులను ఫాస్టుట్రాక్ విధానంలో మంజూరు చేస్తుంది. తాగునీరు, డ్రెయినేజీ, ఎలక్ట్రికల్, ఫైబర్ వంటి అన్ని సదుపాయాలను ప్రాజెక్టు వద్దకే సమకూరుస్తుంది.

ఎంపికైన డెవలపర్లు డిజైన్, నిర్మాణం, ఆపరేట్, ప్రాజెక్టు కాలంలో అమ్ముకొనే వెసులుబాటు ఉంటుంది. సీఆర్‌డీఏ షేర్‌ని డెవలపర్ చెల్లించాలి. గ్రాస్ ఫ్లోర్ ఏరియాపై డెవలపర్‌కు 100 శాతం లాభం వస్తుంది. అయితే దీనికి అల్లా టప్పా కంపెనీలకు అర్హత ఉండదు. గత ఐదేళ్లలో రూ. 600 కోట్ల విలువ చేసే ప్రాజెక్టులు పూర్తి చేసిన ఏజెన్సీలకే పిచ్చుకలపాలెం ప్రాజెక్టుని ఎంపిక చేస్తారు. మందడం ప్రాజెక్టు అర్హత పొందాలంటే కనీసం రూ. 1,050 కోట్ల టెక్నికల్ అర్హత ఉండాలి. రాయపూడి ప్రాజెక్టుకి అయితే రూ. 2,300 కోట్ల టెక్నికల్ ఎలిజిబిలిటీ ఉండాలి. అలానే ఫైనాన్సియల్ అర్హత వరుసగా రూ. 150 కోట్లు, రూ. 260 కోట్లు, రూ. 580 కోట్లు కలిగి ఉండాలి. గ్రాస్ ఫ్లోర్ ఏరియాలో సీఆర్‌డీఏ షేరు 25 శాతం, అంతకంటే పెచ్చు ప్రతిపాదించే సంస్థలను వడపోసి ఎంపిక చేస్తారు.

18 కంపెనీలు.. రూ.36 వేల కోట్లు

- 1.50 లక్షల మందికి ఉద్యోగాల కల్పన
- సీఐఐ సదస్సు చివరి రోజు సీఆర్‌డీఏతో కంపెనీల ఒప్పందాలు

గుంటూరు,తుళ్లూరు నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో చివరి రోజు శనివారం ఏపీ సీఆర్‌డీఏతో మరికొన్ని సంస్థలు ఒప్పందం చేసుకొన్నాయి. రూ.వేల కోట్ల పెట్టుబడులు పెడతామని ఎంవోయూ కుదుర్చుకున్నాయి. వాటి ద్వారా లక్షన్నర మందికి పైగా ఉద్యోగ ఉపాధి కల్పన జరుగుతుందని అంచనా వేస్తున్నారు. మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు మూడు రోజుల పాటు అక్కడే ఉండి పెట్టుబడి దారులతో చర్చలు జరిపి.. ఎంవోయూలు చేసుకున్నారు.

- మై ఏబీసీ(మలేషియా ఆంధ్రప్రదేశ్ బిజినెస్ చాంబర్ ఆఫ్ కామర్స్) సంస్థ రియల్ ఎస్టేట్ రంగంలో రూ.2 వేల కోట్లు.
- ఎఫ్ఈఎఫ్(ఫ్యాషన్ ఎంటర్‌ప్రెన్యూర్ ఫండ్) సంస్థ మీడియా రంగంలో రూ.1,200 కోట్లు.
- సీపీడబ్ల్యూడీ సంస్థ రియల్ ఎస్టేట్ రంగంలో రూ.2,523 కోట్లు.
- అమరా టీవీఈటీ సంస్థ టెక్నికల్ అండ్ వొకేషనల్ ట్రైనీ హబ్ ఏర్పాటు చేసి రూ.100 కోట్లను పెట్టుబడి పెట్టనుంది.
- జింకాన సంస్థ టూరిజం, హాస్పిటాలిటీ రంగంలో రూ.150 కోట్లు.
- జేపీవీఏస్ సంస్థ మౌలిక సదుపాయాల రంగంలో రూ. 800 కోట్లు.
- ఛాంపియన్స్ వైఏసీహెచ్‌టీ క్లబ్ పర్యాటక, హాస్పిటాలిటీ రంగంలో రూ.126 కోట్లు.
- ఛాంపియన్స్ లగ్జరీ రిసార్ట్స్ సంస్థ పర్యాటక రంగంలో రూ. 225 కోట్ల పెట్టుబడి.
- ఛాంపియన్స్ ఇన్ఫ్రామెట్రిక్స్ సంస్థ జీసీసీ రంగంలో రూ. 225 కోట్లు.
- బస్లీవుడ్ స్కూల్ రూ.40కోట్లు, లేక్‌వుడ్ డెంటల్ రూ. 500 కోట్లు.
- ఓం శ్రీ భవాని సాయిహోటల్, కన్వెన్షన్ సెంటర్ రూ. 1,200 కోట్లతో ఏర్పాటు.
- మహాలక్ష్మి సంస్థ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్ రూ. 330 కోట్లతో నిర్మాణం.
- కోపెరాసి తెలుగు బెర్‌హద్ సంస్థ నిర్మాణ రంగంలో రూ. 500 కోట్లు.
- సూర్య సఖి కాంపొనెంట్స్ ప్రైవేటు అయాండ్ పనేగో ఇన్‌ఫ్రా ప్రైవేటు లిమిటెడ్ సంస్థ స్టీల్ ఫ్యాబ్రికేషన్, ఎరెక్షన్ యూనిట్‌కు రూ. 100 కోట్లు పెట్టుబడి.
- ఇన్‌రాయల్ గ్రూపు సంస్థ ఇంటిగ్రేటెడ్ ఫర్నీచర్ యూనిట్ రూ.268.8 కోట్లతో స్థాపన.
- క్రాస్‌కోర్ట్స్ స్పోర్ట్స్ క్లబ్ సంస్థ రూ.2,600 కోట్లతో క్రీడా పరికరాల ఉత్పత్తి యూనిట్.
- ఎలివేట్ ఏఐ సంస్థ సాఫ్ట్‌వేర్ రంగంలో రూ.2,600 కోట్ల పెట్టుబడి.
- ఏఎస్‌సీ కమ్యూనికేషన్స్ మలేషియా సంస్థ రూ.40 కోట్ల పెట్టుబడి.
- మీడియా రంగంలో ఈస్పోర్ట్స్ ఎపెక్స్ సంస్థ రూ.300 కోట్లు పెట్టుబడి.



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో జేసీ అశితోష్ శ్రీవాస్తవ

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

- సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ

గుంటూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రంథాలయా నికి రావాలని పిలుపునిచ్చారు. పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞాన వంతులుగా మారగలమని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ, డిప్యూటీ లైబ్రేరియన్ కందుల ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను జేసీ అశితోష్ శ్రీవాస్తవ అభినందించారు.



లింగరూపంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వైభవంగా లక్ష బిల్వార్చన

తాడేపల్లి టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సీతానగరంలో ఉన్న పార్వతి సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో శనివారం కార్తిక ఏకాదశి సందర్భంగా లక్ష బిల్వార్చన వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, పుష్పాలంకరణ, గోపూజ, నవగ్రహ పూజలు విశేషంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శివలింగ రూపంలో ఏర్పాటు చేసిన దీపాలంకరణ విశేషంగా ఆకట్టుకుంది.


సత్యనారాయణ
రమా ఫిలింస్
MEGA STAR AS COWBOY
Grand Re-Release
ON 21ST NOVEMBER
4K
5.1 Digital
SANDHYA 70 MM ఆర్టీసీ క్రాస్ రోడ్స్
Booking Opens Today


DR. NAGESHWAR RAO PUJARI PRESENTS
A WIN ORIGINAL PRODUCTION
WIN
రాజు Weds రాంబాయి
NOVEMBER
21st
RELEASE
IN THEATERS
WRITTEN & DIRECTED BY SAAILU KAAMPATI
PRODUCED BY VENU UDUGULA, RAHUL MOPIDEVI


GULSHAN KUMAR, BHUSHAN KUMAR & T-SERIES FILMS PRESENTS
TRAILER LAUNCH EVENT
ON 18TH NOV, 5PM ONWARDS
@KURNOOL OUT DOOR STADIUM
DRONE SHOW
FIRST TIME EVER IN TELUGU CINEMA & KURNOOL
ANDHRA KING
తాలూకా
MAHESH BABU .P
NAVEEN YERNENI Y RAVI SHANKAR
IN THEATRES
28TH NOV
WORLDWIDE
BIOPIC OF A FAN


SRI LAKSHMI JYOTHI CREATIONS
WORLDWIDE IN THEATRES
NOV
21
ACTION KING ARJUN
AISHWARYA RAJESH
మఫ్టీ పోలీస్
WRITTEN & DIRECTED BY DINESH LAKSHMANAN
PRODUCED BY G ARULKUMAR
TAMIL - TELUGU - KANNADA - MALAYALAM


ప్రేమంటే
Thrill-u Praptirasthu!
A LEON JAMES MUSICAL
IN CINEMAS 21ST NOV, 2025 WORLDWIDE


సిస్టర్ రాణి మరియ గారి యదార్థ గాథ:
ద ఫేస్ ఆఫ్ ద ఫేస్లెస్ (క్షమాపణ గాథ) తెలుగు లో...
సమర్పించు
2024 ఆస్కార్ అవార్డు కోసం నామినేట్ చేయబడిన చిత్రం
THE FACE OF THE FACELESS
ద ఫేస్ ఆఫ్ ద ఫేస్లెస్
2024 సంవత్సర ఉత్తమ క్రైస్తవ చిత్రం
123 అంతర్జాతీయ అవార్డులు
SHAISON P. OUSEPH
SANDRA D'SOUZA RANA
RANJAN ABRAHAM
TRI LIGHT CREATIONS
నవంబర్ 21 విడుదల


ANYUKTH RAM PICTURES
WORLD WIDE RELEASE
DECEMBER 12 2025
CH. RAMA RAO'S
ఘంటసాల
THE GREAT
PRODUCER Mrs CH. PHANI
DIRECTOR CH. RAMA RAO
KARRI BALAJI VASU RAO SALURI VENU MURALIDHAR .V DR. SHYAM KUMAR .P


RETRO
BLOCKBUSTER
SPIRIT MEDIA AND WAYFARER FILMS PRESENT
DULQUER SALMAAN IN
కాంత
WRITTEN & DIRECTED BY SELVAMANI SELVARAJ
IN CINEMAS NOW

సివిల్స్ ఉచిత శిక్షణకు దరఖాస్తులు

నరసరావుపేట కల్చరల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ద్వారా సివిల్ సర్వీసు ప్రిలిమినరి, మెయిన్స్ పరీక్షలకు విజయవాడలోని బీసీ స్టడీ సర్కిల్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు శనివారం పల్నాడు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు బయోడేటా, రెండు ఫోటోలతో పాటు సంబందిత ధ్రువీకరణ పత్రాలను జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ నెల 25వ తేదిలోగా అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 9030453891, 7660937002 నంబర్లలో సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

లక్ష్యసాధనకు ప్రణాళిబద్ధంగా కృషి చేయాలి

● నైపుణ్యాభివృద్ధి సంస్థ ఈడీ గడ్డిపాటి అనిల్‌కుమార్



విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న గడ్డిపాటి అనిల్ కుమార్, చిత్రంలో భాష్యం రామకృష్ణ తదితరులు

గుంటూరు(విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులు, గురువులు గర్వించేలా విద్యార్థులు జీవితంతో రాణించాలని అప్పుడే ఆత్మసంతృప్తి కలుగుతుందని నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గడ్డిపాటి అనిల్‌కుమార్ అన్నారు. శనివారం రింగ్ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో స్పోర్ట్స్ మీట్ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయంతో ఆనందం, సంతృప్తి కలుగుతాయని, అలాగే విజయం ఎంతో మందికి ప్రేరణను, స్ఫూర్తిని అందిస్తుందన్నారు. విద్యార్థులు ఆత్మనూన్యతను వీడి ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ ధైర్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. తొలుత భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణతో కలిసి స్పోర్ట్స్ మీట్, భాష్యం బ్లూమ్స్ జెండాలను ఆవిష్కరించి క్రీడా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ జడ్ఈవో వరలక్ష్మి, ప్రిన్సిపాల్ గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

● పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, పాల్గొన్న పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం

గుంటూరు(తూర్పు), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యం మన తోడు ఉంటుందని జిల్లా పర్యావరణ ఇంజనీరు నజీనా బేగం అన్నారు. గుంటూరు ఆర్ అగ్రహారం కర్నూరపు వెంకట నారాయణ డిగ్రీ కళాశాలలో శనివారం జరిగిన స్వర్ణ ఆంధ్రా-స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో పాల్గొని వ్యక్తిగత, సామాజిక శుభ్రత అనే అంశంపై ఆమె ప్రసంగించారు. వ్యక్తిగత శుభ్రతతో పాటు సామాజిక శుభ్రత ముఖ్యమన్నారు. చేతులను శుభ్రం చేసుకోవడం, శుభ్రమైన ఆహారం, నీరు తీసుకోవడమే వ్యక్తిగత పరిశుభ్రత అని, వ్యర్థాలను సక్రమంగా పారవేయడం, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, రోడ్లపై ఉమ్మకుండా ఉండటం వంటివి పరిసరాల శుభ్రత అని అన్నారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రతలను అలవాటుగా మార్చుకుంటేనే స్వచ్ఛ ఆంధ్రా లక్ష్యం సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు స్వచ్ఛ ఆంధ్రలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం వ్యక్తిగత, సామాజిక శుభ్రత అనే అంశంపై జరిగిన వక్తృత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్ శ్రీనివాసరావు, పర్యావరణ కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి ఎరువుల వ్యాపారి మృతి


పోద సురేష్‌బాబు (ఫైల్ ఫొటో)

యడ్లపాడు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి ఎరువుల వ్యాపారి మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, చినగంజాం మండలం గోసనపూడి గ్రామానికి చెందిన పోద సురేష్‌బాబు (45) కర్ణాటకకు చెందిన కె.సతీష్, కె.గోవిందరెడ్డితో కలసి కర్ణాటకలోని విజయపురజిల్లా ముద్దేబిహార్‌లో ఫర్టిలైజర్స్ వ్యాపారం చేస్తున్నాడు. క్యాన్సర్‌తో బాధపడుతున్న తల్లి లక్ష్మికి చికిత్స చేయించేందుకు నెల రోజుల కిందట గుంటూరు వచ్చాడు. ఈ క్రమంలో ఈ నెల 12న కర్ణాటకకు చెందిన సతీష్, గోవిందరెడ్డి మరో ఇద్దరు జగదీష్, గిరీష్‌తో కలసి గుంటూరు వచ్చారు. వారితో కలిసి సురేష్ కారులో ఇంకొల్లు బయలుదేరాడు. ఈ క్రమంలో ఏమైందో తెలీదు కాని కారులోనే సురేష్ పురుగుల మందు తాగగా సహచరులు కొండ్రుపాడులోని కాటూరి ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్సపొందుతూ సురేష్‌బాబు 14న మృతిచెందాడు. భార్య స్వాతి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పరకామణి దొంగలు తప్పించుకోలేరు

● ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

పిడుగురాళ్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తిరుమల వేంకటేశ్వరస్వామి పరకామణి దొంగలు తప్పించుకోలేరని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. శనివారం పిడుగురాళ్ల పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. పరకామణి దొంగతనంపై ఫిర్యాదు చేసిన సీఐ శుక్రవారం హత్యకు గురికావడం అనుమానంగా ఉందన్నారు. టీటీడీలో కల్తీ నెయ్యి విషయంలో మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాత్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. నిజాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తాయన్నారు. విశాఖ సమ్మిట్‌లో కూటమి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతోనే పారిశ్రామికవేత్తలు ఎంవోయూ కుదుర్చుకుంటున్నారని చెప్పారు. గురజాలలో శాంతి కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాలలో క్రమక్రమంగా ఫ్యాక్షన్‌ను తగ్గించడం వల్లే ఇప్పుడు పిల్లలు విదేశాలలో ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. నడికూడిలో నిర్మాణంలో ఉన్న మెడికల్ కళాశాలను త్వరలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సందర్శించనున్నారని, పిడుగురాళ్లలో డిగ్రీ కళాశాల కూడా త్వరలో మంజూరు కానుందని యరపతినేని చెప్పారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ కేవీ సుబ్బారావు, షేక్ బాబావలి, తురకా వీరాస్వామి, కామిశెట్టి రమేష్, మేకల సాంబశివరావు, జొన్నలగడ్డ శ్రీను, మందా డేవిడ్, దేవళ్ల రాంబాబు, దూదేకుల ఖాశింసైదా తదితరులు పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

నాదెండ్ల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మైనర్ బాలికకు మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసిన సంఘటనకు సంబంధించి ఒక యువకుడిపై నాదెండ్ల పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఎస్ఐ పుల్లారావు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని కనపర్రు గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలిక నరసరావుపేటలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. గత నెల 7వ తేదీన ఇంట్లో ఉన్న మైనర్ బాలికను అర్ధరాత్రి సమయంలో నరసరావుపేటకు చెందిన బాలు అనే యువకుడు మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేశాడు. ఈ క్రమంలో బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యువకుడి పై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పుల్లారావు తెలిపారు.

ప్రతి ఇల్లు ఓ పవర్ జనరేటరే

● ఏపీసీపీడీసీఎల్ జిల్లా ఎస్ఈ విజయ్‌కుమార్

రెంటచింతల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): సూర్యఘర్ పథకంతో ప్రతి ఇంటిని ఓ పవర్ జనరేట్‌గా మార్చుకోవచ్చని జిల్లా ఏపీసీపీడీసీఎల్ ఎస్ఈ ప్రత్తిపాటి విజయ్‌కుమార్ అన్నారు. రెంటచింతల విద్యుత్ సబ్‌స్టేషన్‌లో జరుగుతున్న రీవ్యాప్ట్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్డీఎస్ఎస్) పనులను శనివారం విజయ్‌కుమార్ పరిశీలించి మాట్లాడుతూ, అధిక విద్యుత్ బిల్లులు చెల్లించే వారంతా సౌర విద్యుత్ వైపు అడుగులు వేయాలన్నారు. సోలార్ పవర్ ఏర్పాటుకు ఒక కిలోవాట్‌కు రూ.30 వేలు, 2 కిలోవాట్లకు రూ.60 వేలు, 3 కిలోవాట్లకు


విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆర్‌డీఎస్ఎస్ పనులను పరిశీలిస్తున్న ఏపీసీపీడీసీఎల్ జిల్లా ఎస్ఈ విజయ్‌కుమార్

రూ.78 వేల వరకు రాయితీ వర్తిస్తుందన్నారు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే 25 సంవత్సరాల వరకు వినియోగంలో ఉంటుందని విద్యుత్ బిల్లులు ఆదా కావడంతో పాటు మిగులు విద్యుత్‌ను డిస్కంలకు విక్రయించవచ్చన్నారు. పల్నాడు జిల్లావ్యాప్తంగా 1162 మందికి సోలార్ ప్యానెల్స్‌ను ఏర్పాటుచేశామని తెలిపారు. మాచర్ల, వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలల్లో సోలార్ పవర్ ప్లాంట్లు ఏర్పాటుకు లైన్ క్లియరైందన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.6.00 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	122, 132, 142
చికెన్ విత్ స్కిన్(కిలో)	230.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	240.00

గుంటూరు మీదుగా ప్రత్యేక రైళ్లు

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదుగా నాందేడ్, తిరుచిరాప్పల్లి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు సదరన్ రైల్వే శనివారం ఒక ప్రకటనలో తెలియజేసింది. రైలు నంబరు 07615 నాందేడ్-తిరుచిరాప్పల్లి ప్రత్యేక రైలు ఈ నెల 18వ తేదీ నుంచి డిసెంబరు 30వ తేదీ వరకు ప్రతి మంగళవారం నడపనున్నట్లు పేర్కొంది. ఈ రైలు నాందేడ్‌లో ప్రతి మంగళవారం మధ్యాహ్నం 3.20కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక 12.35కి నడికుడి, 1.30కి సత్తెనపల్లి, 2.15కి గుంటూరు, 3.15కి తెనాలి, 3.50కి బాపట్ల, 4.05కి చీరాల, బుధవారం సాయంత్రం 6 గంటలకు తిరుచిరాప్పల్లి చేరుకుం టుందని తెలిపింది. అలాగే రైలు నంబరు 07616 తిరుచిరాప్పల్లి-నాందేడ్ స్పెషల్ రైలు ఈ నెల 19 నుంచి డిసెంబరు 31 వరకు ప్రతి బుధవారం నడప నున్నట్లు పేర్కొంది. ఈ రైలు ప్రతి బుధవారం రాత్రి 9 గంటలకు బయలుదేరి గురువారం ఉదయం 10.20కి చీరాల, 10.38కి బాపట్ల, 11.13కి తెనాలి, 12 గంటలకు గుంటూరు, 12.44కి సత్తెనపల్లి, 1.39కి నడికుడి, సాయంత్రం 4.30కి చర్లపల్లి, రాత్రి 11 గంటలకు నాందేడ్ చేరుకుంటుందని తెలిపింది. ఈ రైళ్లకు తిరుపతి, వెల్లూరు, తిరువణ్ణామలైలోనూ నిలుపుదల సదుపాయం కల్పించారు.

పంచాయతీ పాలన ప్రక్షాళన!

(5వ పేజీ తరువాయి)

విభాగాలుగా విభజించనున్నారు. వీటి ద్వారా సేవలందించేందుకు సిబ్బందిని నియమిస్తారు. ఇంజనీరింగ్, డిజిటల్ అసిస్టెంట్లు ఇక నుంచి గ్రామ పంచాయతీల్లో ప్లానింగ్ అసిస్టెంట్లుగా సేవలందించనున్నారు. గ్రామల్లో కూడా భవనాలు, లేఅవుట్ నిబంధనలు ఇక నుంచి అమలు చేయనున్నారు. స్పెషల్ గ్రేడ్ కల్పించిన పంచాయతీని రూర్బన్ పంచాయతీ అని పిలుస్తారు. వీటిలో గ్రేడ్ -1 పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతి కల్పించి ప్రత్యేక అధికారులుగా నియమిస్తారు. ఇక నుంచి పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ అభివృద్ధి అధికారులు(పీడీవో)గా పిలుస్తారు. రూర్బన్ పంచాయతీలకు డిప్యూటీ ఎంపీడీవో కేడర్ అధికారులను నియమిస్తారు. ప్రభుత్వం 6 గ్రేడ్‌లుగా ఉన్న గ్రామ పంచాయతీలను రూర్బన్ పంచాయతీతో పాటు గ్రేడ్ -1, గ్రేడ్ -2, గ్రేడ్ -3 పంచాయతీలుగా విభజించింది. జూనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ కమ్ బిల్ కలెక్టర్లలో సీనియారిటీని బట్టి వారికి పదోన్నతులు కల్పించి రూర్బన్ పంచాయతీల్లో సీనియర్ అసిస్టెంట్లుగా నియమించనున్నారు.

1. కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.
2. ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్ ఆఫీస్, గుంటూరు.
3. జాయింట్ డైరెక్టర్, పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం సమీకృత ప్రాంతీయ కార్యాలయం (ఐఆర్ఓ) గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-520010.
4. మెంబర్ సెక్రటరీ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి బోర్డ్, పర్యావరణ్ భవన్, ఎపిఐఐసి కాలనీ రోడ్, గురునానక్ కాలనీ, ఆటోనగర్, విజయవాడ-520007.
5. జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ కార్యాలయము, ఫ్లాట్ నెం.41, కనకదుర్గ ఆఫీసర్స్ కాలనీ, గురునానక్ రోడ్, విజయవాడ.
6. ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్, ప్రాంతీయ కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, డి.నెం.135-43, మొదటి అంతస్థు, SBI బిల్డింగ్ పైన, లక్ష్మీ కాంప్లెక్స్, JKC కాలేజి రోడ్, గుంటూరు, గుంటూరు జిల్లా.
7. జనరల్ మేనేజర్ వారి కార్యాలయం, జిల్లా పరిశ్రమల కేంద్రం, గుంటూరు, గుంటూరు జిల్లా.
8. జిల్లా రెవిన్యూ అధికారి వారి కార్యాలయం, గుంటూరు, గుంటూరు జిల్లా.
9. తహశీల్దార్ వారి కార్యాలయం, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
10. తహశీల్దార్ వారి కార్యాలయం, అమరావతి మండలం, పల్నాడు జిల్లా.
11. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, అనంతవరం (గ్రా), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
12. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, వడ్డమాను (గ్రా), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
13. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, పెద్ద మద్దూరు (గ్రా), అమరావతి మండలం, పల్నాడు జిల్లా.
14. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, దావపాడు (గ్రా), అమరావతి మండలం, పల్నాడు జిల్లా.
15. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, యండ్రాయి (గ్రా), అమరావతి మండలం, పల్నాడు జిల్లా.
16. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, కర్లపూడి (గ్రా), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
17. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, నెక్కల్లు (గ్రా), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
18. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, సాకమూరు (గ్రా), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.
19. పంచాయతీ సెక్రటరీ వారి కార్యాలయం, దొండపాడు (గ్రా), తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా.

ఈ ప్రతిపాదిత కార్యకలాపాల వలన పర్యావరణ పరంగా ఇబ్బందులను ఎదుర్కొనువారు కేంద్ర పర్యావరణ, అడవుల మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన పర్యావరణ అంచనా ప్రకటన నెం.యస్.ఓ.1533 తేది 14.09.2006 మరియు తదుపరి సవరణలను అనుసరిస్తూ తమ అభిప్రాయములు, సూచనలు, అభ్యంతరాలు, సలహోలు ఏమైనా ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేది నుండి 30 రోజులలోపు లిఖిత పూర్వకముగా క్రింది సంతకందారునకు తెలియపరచమని కోరడమైనది లేదా పైన పేర్కొనబడిన తేది, సమయము, వేదిక నందు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమములో స్వయముగా పాల్గొని తమ అభిప్రాయములు సూచనలు, అభ్యంతరాలు, సలహోలు తెలియజేయవచ్చును.

ప్రదేశం: గుంటూరు
తేది : 15-11-2025

సం/- ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరు
ఆంధ్రప్రదేశ్ కాలుష్యనియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయం, గుంటూరు

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ



విద్యార్థినిని అభినందిస్తున్న వీసీ ఆచార్య నాగభూషణ్ తదితరులు

పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో విజ్ఞాన్స్ విద్యార్థినికి గోల్డ్ మెడల్

గుంటూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థిని ఈటూరి లక్ష్మీ వినయశ్రీ జాతీయ స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి విశేష ప్రతిభ చాటినట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో విద్యార్థినిని అభినందించారు. సీఎస్‌ఈ ఏఐఎంఎల్ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మీ వినయశ్రీ, నవంబరు 2 నుంచి 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో పవర్‌లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఫెడరేషన్ కప్ (మెన్ అండ్ ఉమెన్) క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో 84 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబర్చిందని తెలిపారు. విద్యార్థిని ఈటూరి లక్ష్మీవినయశ్రీ మాట్లాడుతూ ఏసియన్ గేమ్స్‌లో పతకం సాధించి దేశానికి గౌరవం తీసుకురావడమే లక్ష్యమని తెలిపింది.



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సత్తాచాటిన ఆర్వీఆర్ జేసీ విద్యార్థులు

గుంటూరు(విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ అక్సెంచర్ గ్రేడ్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో చౌడవరంలోని ఆర్వీఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 77 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షల వార్షిక ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారని వివరించారు. ఎంపికైన విద్యార్థులు బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్ హోదాలో పని చేస్తారని, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.18,000 స్టైపెండ్ సంస్థ ఇస్తుందన్నారు. సీఎస్ బీ ఎస్ నుంచి 10 మంది, డేటా సైన్స్ విభాగం నుంచి 13 మంది, ఏఐఎంఎల్ నుంచి 19 మంది, ఐఓటి నుంచి 7 మంది, సీఎస్‌ఈ నుంచి 8 మంది, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ నుంచి 6 మంది, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ నుంచి 3 మంది, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి 8 మంది, మెకానికల్ నుంచి ఒకరు, ఎంసీఏ విభాగం నుంచి ఇద్దరు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థినీ, విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, వివిధ విభాగాల హెచ్‌వోడీలు అభినందించారు.

డాక్టర్ ఉమాశంకర్‌కు స్టార్ ఎక్సలెన్స్ అవార్డు

గుంటూరు మెడికల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గుంటూరు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమ రీతిలో సంతాన సాఫల్యత వైద్యసేవలు అందిస్తున్న ప్రముఖ ఐవీఎఫ్ వైద్యనిపుణుడు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ ప్రతిష్టాత్మకమైన స్టార్ సంపూర్ణ రెసిడెన్షియల్ ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. పూణేలో జరిగిన స్టార్ సంపూర్ణ ఫాక్సీ రెసిడెన్షియల్ కాన్ఫరెన్స్ 2025లో డాక్టర్ ఉమాశంకర్‌కు, డాక్టర్ సునీత టెండూల్కర్ ఈ పురస్కారాన్ని అందజేశారు. దేశవ్యాప్తంగా మహిళా ఆరోగ్య సంరక్షణకు విశిష్టమైన వైద్య సేవలు అదిస్తున్న గైనకాలజిస్టులను ఎంపిక చేసి ఈ స్టార్ సంపూర్ణ రెసిడెన్షియల్ ఎక్సెన్స్ అవార్డులను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ నుంచి డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ ఈ పురస్కారాన్ని అందుకోవడం విశేషం. గుంటూరు అబ్‌స్ట్రెటిక్స్ గైనకలాజికల్ సొసైటీ ద్వారా మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, వైద్యుల్లో వృత్తి నైపుణ్యాం పెంచేందుకు వైద్య సదస్సులు, వర్క్ షాప్‌లు ఏర్పాటు చేసినందుకు ఈ పురస్కారానికి ఎంపికయ్యారు.



అవార్డు అందుకుంటున్న డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్

రెడ్ క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా పి.రామచంద్రరాజు



రెడ్ క్రాస్ వైస్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న రామచంద్రరాజు

గుంటూరు (తూర్పు), నవంబరు 15(ఆంధ్ర జ్యోతి): ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా గుంటూరుకు చెందిన పి.రామచంద్రరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యాలయంలో రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వైడీ రామారావు సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. కోవిడ్ 19 సమయంలో జిల్లా వ్యాప్తంగా మందుల పంపిణీ, కోవిడ్ నిర్ధారణ పరీక్ష శిబిరం, వ్యాక్సినేషన్ సెంటర్, నిత్యవసర వస్తువుల పంపిణీ వంటి సేవలు ద్వారా జాతీయస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి నాటి రాష్ట్రపతి నుంచి ప్రత్యేక ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా పి.రామచంద్రరాజు మాట్లాడుతూ కార్యవర్గ సభ్యుల సహకారంతో సంస్థ సేవలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత పరిచేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అమరావతిలో రెడ్‌క్రాస్ సంస్థకు భూమిని కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్‌గా ఎంపికైన రామచంద్రరాజుకు పలువురు అభినందనలు తెలిపారు.

సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి కీలకంగా సహకార వ్యవస్థ

● డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి సహకార వ్యవస్థ కీలక భూమికి పోషిస్తుందని జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ వడ్రాణం హరిబాబు తెలిపారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు సందర్భంగా గుంటూరులోని కోర్టు రోడ్డులోనున్న డీసీఎంఎస్ కార్యాలయంలో శనివారం సహకార పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, పారదర్శక సేవలు, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు, సుస్థిర వ్యవసాయ అభివృద్ధికి సహకార వ్యవస్థ తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆపరేటివ్ జోనల్ ఆఫీసర్ వేదాంత్ రెడ్డి, డీసీవో వీరాచారి, సేనా రెడ్డి, బిజినెస్ మేనేజర్ హరిగోపాల్ తదితరులున్నారు.

వృద్ధురాలిని అనాధాశ్రమంలో చేర్పించిన హరిబాబు



వృద్ధురాలిని అనాథ ఆశ్రమంలో చేర్పుతున్న హరిబాబునాయుడు తదితరులు

డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు నాయుడు మానవత్వాన్ని చాటుకున్నారు. నల్లపాడు రోడ్డు లో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో వెళుతుండగా రోడ్డు మధ్యలో అనారోగ్యంతో అచేతనంగా పడి ఉన్న వజ్రమ్మ అనే వృద్ధురాలిని గమనించి కారు ఆపి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆమెకు తక్షణమే అందించాల్సిన వైద్య సహాయం అందించి అనంతరం అనాధాశ్రమంలో అప్పగించారు.

ఆర్వోబీ పనులతో ప్రజలకు ఇబ్బంది కలగకూడదు

● కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలు



శంకర్‌విలాస్ ఆర్‌వోబీ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్, పురోగతిని వివరిస్తున్న కమిషనర్

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రజలు, వాహనదారులకు శంకర్ విలాస్ ఆర్వోబీ వద్ద నిర్దేశించిన ప్రాంతాల్లో ప్రయాణించటానికి ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులు కొనసాగించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఆమె నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి అరండల్‌పేట వైపు శంకర్ విలాస్ ఆర్వోబీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వీస్ రోడ్లలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా గుత్తేదారులు నిర్మాణ పనులు నిర్వహించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్మాణ పనుల సామగ్రిని, పిల్లర్ల తవ్వకాలలో వచ్చిన మట్టిని నిర్దేశిత ప్రాంతాల్లోనే నిల్వ చేసుకోవాలని సూచించారు. తాత్కాలిక మురుగు కాలువ నీరు రహదారిపై ప్రవహించకుండా సమీప కాలువలోకి మళ్లించేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్వోబీ ప్రదేశంలో నగరపాలకసంస్థ చేపట్టిన పనులను గురించి కలెక్టర్‌కు కమిషనర్ శ్రీనివాసులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ ఎస్‌ఈ శ్రీనివాసమూర్తి, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, పనులు నిర్వహిస్తున్న కంపెనీ ప్రతినిధులు, మున్సిపల్, ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

● సంయుక్త కలెక్టర్ అశుతోష్‌శ్రీవాస్తవ

గుంటూరు(విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాలకు వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ, డిప్యూటీ లైబ్రేరియన్ కందుల ఝాన్సీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను జేసీ అశితోష్ శ్రీవాస్తవ అభినందించారు.



పోటీల్లో గెలుపొందిన విద్యార్థులతో జేసీ అశితోష్ శ్రీవాస్తవ

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన

గుంటూరు(తూర్పు), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నగరంలో ఘనంగా జరుగుతున్నాయి. ఎస్వీఎన్ కాలనీ, బృందావన్‌గార్డెన్స్, పట్టాభిపురం గ్రంథాలయ శాఖలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలను పట్టాభిపురంలో గ్రంథాలయ పాలకులు పి.సత్యశిరీష పర్యవేక్షణలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ, బృందావన్ గార్డెన్స్‌లో గ్రంథాలయాధికారి బి.శకుంతల ఆధ్వర్యంలో గ్రంథాలయ కమిటి ఉపాధ్యక్షుడు చావా బోసు ప్రారంభించారు. అనంతరం విద్యార్థినులకు పర్యావరణ పరిరక్షణపై డ్రాయింగ్ పోటీలు, ఆపరేషన్ సిందూర్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

● గుంటూరు(విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, యువత గ్రంథాలయాల్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఎలక్ట్రికల్ ఇంజనీరు చంద్రశేఖర్ అన్నారు. ప్రాంతీయ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వీఎస్ఎస్ ఎన్ మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు.

కియా ఓనర్‌షిప్ సర్వీస్ క్యాంప్ ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డైరెక్టర్ రావెళ్ల తారక రస్య

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కియా అధీకృత డీలర్ సింహ కియా తమ గుంటూరు షోరూంలో ఓనర్ షిప్ సర్వీస్ క్యాంప్‌ను సింహ మోటార్స్ డైరెక్టర్ రావెళ్ల తారక రస్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రస్య మాట్లాడుతూ నేటి నుంచి 23వ తేది వరకు నిర్వహించనున్న ఈ క్యాంప్‌లో కస్టమర్ల కోసం కారు బాడీ వాష్, కారు కేర్ సర్వీస్‌లో 20 శాతం తగ్గింపు, కాంప్లిమెంటరీ వెహికల్ హెల్త్ చెకప్, యాక్సెసరీస్‌లో 10 శాతం తగ్గింపు , కారు ఎక్స్ఛేంజ్ ఉచిత ఎవాల్యూవేషన్ వంటి పలు రకాల ఆఫర్స్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయాలను కియా కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 7799930933/7799981522 ఈ ఫోన్‌నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

డిసెంబరు 10 నుంచి లలిత కళా ఉత్సవం

గుంటూరు(విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): లలిత కళలను ప్రోత్సహించడమే లక్ష్యంగా మూడు దశాబ్దాల నుంచి బాలకుటీర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లలిత కళా ఉత్సవం డిసెంబరు 10 నుంచి నిర్వహిస్తున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నన్నపనేని మంగాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులలో ఒకరైన గరిగె ప్రభావతి స్మృతి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. లలిత కళల్లో ప్రతిభావంతులైన బాలలకు 'ప్రతిభా పల్లవం' పురస్కారాన్ని, బాల సాహితీ సృజనకర్తలకు మంగాదేవి బాలసాహిత్య పురస్కారం, బాల సేవా తత్పరులకు 'మంగాదేవి విశిష్ట సేవా పురస్కారం, మహిళాభ్యున్నతికి విశేష సేవలందిస్తున్న మహిళలకు 'మాలతీ ప్రమదా పురస్కారం అందిస్తామని తెలిపారు. వివిధ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారని వివరించారు. పోటీల్లో పాల్గొనే వారు ఈ నెల 20 నుంచి www.svbk.in వెబ్ సైట్‌లో మాత్రమే రిజిస్టరు చేసుకోవాలని సూచించారు. వివరాలకు శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ 3వ లైన్, శ్యామలనగర్, గుంటూరు (0863-2232405, 9390115480) సంప్రదించాలని సూచించారు.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చేలా చూడాలి

గుంటూరు సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చేలా చూడాల్సిన బాధ్యత ఇన్పుట్ డీలర్లపై ఉందని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.పద్మావతి అన్నారు. గుంటూరులోని కృషి భవన్‌లో శనివారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదనలు అందజేసి రైతు శ్రేయస్సు కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వెంకటేశ్వరరావు, డిప్లొమా కోర్సు సమన్వయకర్త టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సుగంధ ద్రవ్యాల సాగులో సాంకేతికతను పెంపొందించాలి

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): సుగంధ ద్రవ్యాల సాగులో రైతులు సాంకేతికతను మరింత పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని వరల్డ్ స్పైసెస్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఎస్) చైర్మన్ రామ్‌కుమార్ మీనన్ అన్నారు. గుంటూరు రింగ్ రోడ్డులో జరుగుతున్న జాతీయ సుగంధ ద్రవ్యాల 4వ సదస్సు శనివారం ముగిసింది. సుగంధ ద్రవ్యాల రంగం బలోపేతం, మార్కెటింగ్ వంటి వివిధ అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగింది. వివిధ రాష్ట్రాలకు చెందిన పలువురు పారిశ్రామిక వేత్తలు హాజరయ్యారు.

యువతరానికి బిర్సాముండా ఒక మార్గదర్శి : బీజేపీ

గుంటూరు(తూర్పు), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ఆదివాసీలపై అణిచివేతకు, తెల్లదొరల అకృత్యాలకు, వలసవాదానికి వ్యతిరేకంగా పోరాడి, నేటి యువతరానికి ఒక మార్గదర్శి దిక్సూచిగా బిర్సా ముండా నిలిచారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు అన్నారు. బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక నల్లచెరువు, మూడు బొమ్మల సెంటర్లో శనివారం బిర్సా ముండా 150 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొర్ర శ్రీనివాస్, దారా అంబేద్కర్, ఈదర శ్రీనివాసరెడ్డి, కొక్కెర శ్రీనివాస్, మాధవరావు, కారంశెట్టి రమేష్, తోట శ్రీనివాస్, బజరంగ్ రామకృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థి పవన్‌దుర్గను అభినందిస్తున్న డీఈవో సివి రేణుక తదితరులు

జాతీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో సత్తా చాటాలి : డీఈవో

గుంటూరు(విద్య), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈనెల 18 నుంచి 23 వరకు జరగనున్న జాతీయ బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లా నుంచి పాల్గొనే విద్యార్థులు సత్తాచాటాలని డీఈవో సీవీ రేణుక శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోటీలో పాల్గొనే విద్యార్థి పవన్ దుర్గ, గైడ్ టీచర్ రామాంజనేయులను డీఈవో రేణుక తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో జి. ఏసురత్నం, జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్ మీరా, విద్యార్థి తండ్రి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

24న ఏపీ బీసీ సంక్షేమ సంఘం భారీ ర్యాలీ

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఓబీసీల సమగ్ర కుల గణన జరిపించాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ విజ్ఞప్తి చేశారు. నల్లపాడు రోడ్డులోని సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమగ్ర కుల జనగణన కోసం ఈనెల 24న గుంటూరులో టీబీ సెంటర్‌లోని పూలే విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా అంకితభావం కలిగిన కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర నాయకులు బాదినేడి వంశీకృష్ణ, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పారేపల్లి మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కోలా అశోక్, వెంకటేష్, కాశీ, వరప్రసాద్ పలువురు నాయకులున్నారు.

ఎస్సీ, ఎస్టీ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. అరండల్‌పేటలోని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలుపై జరిగిన సమీక్ష సమావేశంలో పలు కేసుల్ని సమీక్షించి, బాధితులతో నాగేంద్ర మాట్లాడారు. రాష్ట్ర రాజధానిగా ఉన్న గుంటూరు జిల్లాలోనూ ఎస్సీ ఎస్టీ యాక్ట్ అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గుంటూరు జిల్లాలో 4 వేలకు పైగా కేసుల్లో పెండింగ్‌లో ఉన్నాయని, 6 వందల కేసుల్లో ఛార్జ్ షీటు దాఖలు చేయలేదన్నారు. చట్టం అమలు కోసం కలెక్టర్ అన్సారియాతో సమస్యలు చర్చిస్తామన్నారు. సమావేశంలో ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు సునీల్, సీనియర్ న్యాయవాది కె. రాజేష్, దళిత బహుజన ఫ్రంట్ నాయకులు కొరివి వినయ్ కుమార్, ఐలా మాణిక్యాలరావు, రావినూతల కమల కుమారి, పొందుగల ప్రకాష్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రనాయక్, దళిత నాయకులు కాకుమాను రవి తదితరులున్నారు.

పోక్సో కేసులో నిందితుడి అరెస్టు

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బాలికకు మాయ మాటలు చెప్పి దొంగ పెళ్లిచేసుకొని, ఆమెపై అత్యాచారానికి ఒడిగట్టిన ఓ యువకుడితో పాటు అతనికి సహకరించిన అతని తల్లి, నాయనమ్మను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ డిఎస్పీ భానోదయ నిందితులను మీడియా ఎదుట హాజరుపరచి వివరాలు వెల్లడించారు. గుంటూరు జిల్లాకి చెందిన బాలిక(16) ఈ ఏడాది మేలో తమ బంధువుల ఇంటికి వివాహం నిమిత్తం ప్రకాశం జిల్లాలోని ఎర్రగొండపాలెం గ్రామానికి వెళ్లగా అక్కడ నెల్లూరు జిల్లా విడవలూరు మండలం అన్నారెడ్డిపాలెం గ్రామానికి చెందిన గంగపతి బన్నీ (20) పరిచయమయ్యాడు. ఆమెకు మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటానని నమ్మించి గత నెల 14న ఆమెను అతని స్నేహితుడితో కలిసి బైక్‌పై ఎక్కించుకొని బలవంతంగా అతని గ్రామానికి తీసుకెళ్లాడు. అక్కడ నిందితుడి తల్లి గంగపతి సుబ్బమ్మ, నాయనమ్మ గంగపతి పద్మమ్మ ఒక పసుపు కొమ్ముతో తాడును కట్టించి పెళ్లి అయిపోయిందని బాలికను నమ్మించారు. అనంతరం నిందితుడు బన్నీ బాలికపై అత్యాచారానికి ఒడిగట్టి మరుసటి రోజు ఆమెను ఇంటి వద్ద వదలి వెళ్లిపోయాడు. ఇంటికి చేరాక జరిగిన విషయాన్ని బాలిక తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ జరిపి నిందితుడిని, అతనికి సహకరించిన అతని తల్లి, నాయనమ్మను పోక్సో చట్టం కింద అరెస్టు చేసినట్లు తెలిపారు. నిందితుడి స్నేహితుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చేస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు.

పోలీసుల అదుపులో డ్రగ్స్ ముఠాలు

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గంజాయి, డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్న రెండు మాదకద్రవ్యాల ముఠాలను ఈస్ట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలాజీ నగర్‌కు చెందిన అభిరాం, దాసరి పాలెం చెందిన మణికంఠ, ఆర్టీసీ కాలనీకి చెందిన లెనిన్, చంద్ర ప్రసాద్, సంగడిగుంట రెడ్ల బజార్‌కు చెందిన మోహిత్ రెడ్డి, గుజ్జనగుండ్లకు చెందిన ప్రకాష్ రెడ్డి, తాడేపల్లికి చెందిన వీరాంజనేయులు, ఏటి అగ్రహారంకు చెందిన ఈశ్వర్ రెడ్డి, సల్మాన్, రోషన్, ఏలూరుకు చెందిన శ్యామ్ రెడ్డి, కొప్పురావూరుకు చెందిన అనిల్, గురు మహారాజ్, నంబూరుకు చెందిన మేర తేజ్ తదితరులు ఓ ముఠాగా ఏర్పడి జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలు అపహరించి వాటి ద్వారా విజయనగరం, ఒడిశా తదితర సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అదే విధంగా బెంగళూరు, గోవా తదితర ప్రాంతాల నుంచి అత్యంత ఖరీదైన ఎండీఎంఏ డ్రగ్స్‌ను తెప్పించి విక్రయిస్తూ వినియోగిస్తున్న మరో ముఠాను పాత గుంటూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

అలాగే నల్లపాడు నుంచి అంకి రెడ్డిపాలెం వెళ్లే రోడ్డులో గంజాయి విక్రయిస్తున్న నలుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. శ్యామల నగర్ 11వలైనుకు చెందిన షేక్ హాఫ్ తలా బ్, గుంటుపల్లి శౌరి దినేష్, కాకాని రోడ్డులోని రాజగోపాల్‌నగర్ జీరో లైన్ కి చెందిన జొన్నలగడ్డ హరీష్ అనేవారు చైతన్య సాయి వద్ద గంజాయి, లిక్విడ్ గంగాయి కొనుగోలు చేస్తుండగా పోలీసులు దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 50 గ్రాముల గంజాయితో పాటు ఐదు గ్రాముల లిక్విడ్ గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు. చైతన్య సాయి ఎక్కడి నుంచి గంజాయి తీసుకువచ్చాడు అనేదానిపై పోలీసులు విచారిస్తున్నారు.

పరిశ్రమలకు రాష్ట్రం స్వర్గధామం

● తూర్పు ఎమ్మెల్యే నసీర్



సీఐఐ సమ్మిట్‌లో స్పీకర్ అయ్యన్న తదితరులతో ఎమ్మెల్యే నసీర్

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి) : పరిశ్రమల ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా మారిందని తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ 30వ భాగస్వామ్య సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థిక అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఐఐ సమ్మిట్ వేదికగా మారిందని చెప్పారు. ఇప్పటి వరకు 5,22,471 కోట్ల పెట్టుబడులతో జరిగిన ఒప్పందాల ద్వారా 2,67,239 ఉద్యోగ అవకాశాలు కల్పించబోతున్నామని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలనే తరిమికొట్టారని, దీంతో యువత భవిత అగమ్యగోచరంగా మారిందని విమర్శించారు. ఐదేళ్లపాటు ఒక్క పరిశ్రమ కూడా ఏపీకి తీసుకురాలేకపోయిన జగన్ క్రెడిట్ చోరీ అని చౌకబారు విమర్శలు చేయడం చూస్తుంటే ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు.

పెట్టుబడులు, అభివృద్ధికి మైలురాయి సీఐఐ సదస్సు : మన్నవ



సీఐఐ సదస్సు వేదికపై మన్నవ మోహనకృష్ణ

గుంటూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి) : విశాఖపట్నంలో రెండు రోజులపాటు ప్రతిష్టాత్మక సీఐఐ భాగస్వామ్య సదస్సు పెట్టుబడులు, అభివృద్ధికి మైలురాయివంటిదని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ అన్నారు. సదస్సులో శనివారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అభివృద్ధికి నాంది పలుకుతూ పెట్టుబడిదారులను ఆహ్వానించారని అన్నారు. రెండు రోజు లు పాటు సాగిన 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు సూపర్ హిట్ అయిం దని, రెండు రోజుల్లో రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించడం గొప్ప రికార్డు అని అన్నారు.

'హత్యలు' వైఎస్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య : కనపర్తి



కనపర్తి శ్రీనివాసరావు

గుంటూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రమోషన్లు, డబ్బు ఆశచూపి నేరాలు, ఘోరాలు చేయించడం, అవి బయట పడగానే వారినే హత్యలు చేయించటం వైఎస్ కుటుంబానికి వెన్నతో పెట్టిన విద్య అని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రులు పరిటాల రవి, వివేకానందరెడ్డి హత్య కేసులలో కీలకమైన సాక్షులు, నిందితులతోపాటు పరకామణి ఫిర్యాది సీఐ సతీష్ కుమార్ హత్య వెనక కూడా ముమ్మాటికీ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి హస్తం ఉందని తీవ్రంగా మండిపడ్డారు. వంద కోట్ల పరకామణి అవినీతి కేసులో కీలక వ్యక్తయిన ఆయన నోరు విప్పితే టీటీడీ మాజీ చైర్మన్ కరుణాకరరెడ్డి, సుబ్బారెడ్డి జైలుకెళ్లాల్సి వస్తుందని గ్రహించి ముందే హత్య చేశారని అన్నారు. జగన్‌రెడ్డి లాంటి నీచుడు రాజకీయాల్లో కొనసాగితే ఏపీ భవిష్యత్తు అంధకారమేనని, ప్రతిపక్ష హోదా కూడా రాకుండా ప్రజలు తరిమికొట్టినా పారిశ్రామికవేత్తలు ఏపీకి రావాలంటే సవాలక్ష ప్రశ్నలు వేస్తున్నారంటే జగన్ రెడ్డి వారిని ఏ స్థాయిలో భయపెట్టారో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు.

ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

గుంటూరు(తూర్పు), నవంబరు 15(ఆంధ్రజ్యోతి) : ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ముస్లింలు ఏకంకావాలని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ లాల్‌వజీర్ పిలుపునిచ్చారు. స్థానిక అరండల్‌పేట, టీడీపీ జిల్లా కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాకిస్తాన్ చేస్తున్న ప్రేరేపిత దాడులను సమర్ధవంతంగా అడ్డుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని కోరారు. విశ్రాంత ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఇమామ్, మౌజన్‌లకు రూ.90 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బాజీ మాస్టర్, షేక్ సుభాని, ఉప్పల శ్రీనివాస్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



ఇంజనీరింగ్ విద్యార్థినులతో కమ్మ జన సేవా సమితి సభ్యులు

స్ఫూర్తి నింపేలా...భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి : మల్లెల

గుంటూరు(తూర్పు), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ఇతరులకు స్ఫూర్తి నింపేలా... మీ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని కమ్మ జన సేవా సమితి అధ్యక్షుడు మల్లెల హరేంద్రనాథ్ చౌదరి అన్నారు. స్థానిక కుందుల రోడ్డులోని కమ్మ బాలికల వసతి గృహంలో శనివారం ఇంజనీరింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థినుల వీడ్కోలు సభ జరిగింది. ఆయన మాట్లాడుతూ సరైన నిర్ణయాలు తీసుకుని జీవితంలో గౌరవ స్థానంలో నిలబడాలని కోరారు. సమితి కార్యదర్శి కన్నెగంటి బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ క్రమశిక్షణ, జీవిత విలువలను పాటించాలని అన్నారు. పారిశ్రామిక వేత్త దండా బ్రహ్మానందం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన మీరు...ఆ ప్రాంతానికే మంచి పేరు తీసుకురావాలన్నారు. అనంతరం 270 మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్ టేబుల్స్‌ను అందజేశారు. విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సమితి కోశాధికారి కావూరి రవిచంద్ర, గౌరవ సలహాదారు వంకాయలపాటి బలరామకృష్ణయ్య, సభ్యులు వడ్లమూడి శివరామకృష్ణయ్య, విశ్రాంత ప్రిన్సిపల్ జీవి రాయుడు, మైనేని సీతారామయ్య, పోసాని వెంకటప్పయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర

గుంటూరు మెడికల్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే పలు వ్యాధుల నుంచి నివారణ పొందవచ్చని గుంటూరు ప్రభుత్వ సమగ్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. డిప్యూటీ కలెక్టర్ సుధారాణి పాల్గొన్నారు.

శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో మహా దీపోత్సవం

గుంటూరు, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): కార్తీక ఏకాదశి పురస్కరించుకొని లాలాపేట మేదరబజారులోనున్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మహా దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు అఖండ దీపాన్ని వెలిగించి ఉత్సవాన్ని ప్రారంభించారు. పలువురు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఉన్నారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు

గుంటూరు(తూర్పు), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): శ్రీ సాయిమంజీర కూచిపూడి ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో కాజ సత్యవతీదేవి నరసింహారావు మెమోరియల్ బాల కళావేదిక నిర్వహణలో 16వ చిల్డ్రన్స్ డ్యాన్స్ ఒలంపియాడ్ కార్యక్రమంలో శనివారం ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై జరిగిన సభకు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ భూసుపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, డాక్టర్ పి.నాగశ్రీహరిత పాల్గొని పెద్దిరాజు హర్షిత, మంగల సుధాశాస్త్రి, నారా లక్ష్య, గాజుల లోచన శ్రీవర్షిత, గోండి హన్వికశ్రీ, ఆదిరాజు హృతిక, సుహితలను బాలకళారత్న పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

డెడికేటెడ్ కమిషన్‌తో కులగణన జరిపించాలి

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు మహేష్

మంగళగిరి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధమైన రిజర్వేషన్లు అమలయ్యేలా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కులగణన జరిపించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు పారేపల్లి మహేష్ డిమాండ్ చేశారు. మంగళగిరిలోని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బీసీ జనగణన, వర్గీకరణ జరుపకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం సామాజిక న్యాయానికి తూట్లు పొడవడమేనంటూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు బీసీలకు చట్టసభల్లో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కులగణన జరిపించాల్సిన అవసరం వుందన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నేతలు జంజనం వరప్రసాద్, ధనుంజయరావు, జీ.జయలక్ష్మీ, దానా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వీజే ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

మంగళగిరి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి వీజే డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో వారం రోజులపాటు జరుగ నున్న ప్రత్యేక సేవా శిబిరం శనివారం ఆత్మకూరు గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని చెప్పారు. కార్యక్రమంలో వీజే డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ గంజి లక్ష్మీ, ఎన్ఎస్ఎస్ యూనిట్-2 ప్రోగ్రాం ఆఫీసర్ సురేష్‌బాబు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎనీ టైం బ్యాగ్ మిషన్ ప్రారంభం

మంగళగిరి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): మంగళగిరి-తాడేపల్లి నగర పాలక సంస్థను ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిడమర్రు రోడ్డులోని మార్కెట్ యార్డు ఆవరణలోని రైతు బజారు వద్ద శనివారం ఏటీబీ (ఎనీ టైం బ్యాగ్ మిషన్)ని శనివారం ప్రారంభించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ, మంగళగిరి మార్కెట్ యార్డు చైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు, పట్టణాన్ని పరిశుభ్రంగా వుంచేందుకు ఈ ఏటీబీ మిషన్లు దోహదపడతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంటీఎంసీ కమిషనర్ అలీం బాషా, అసిస్టెంట్ కమిషనర్ పట్లూరి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు పరమేశ్వరరావు, బైరబోయిన పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి బైబిల్ క్విజ్ పోటీలు

ఫిరంగిపురం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నుదురుపాడు గ్రామంలో డిసెంబరు 13వ తేదీన జిల్లా స్థాయి బైబిల్ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నామని క్విజ్ కన్వీనర్ పాస్టర్ పీ దాసు శనివారం తెలిపారు. ప్రతి గ్రూపునకు ముగ్గురు సభ్యులు ఉండాలని, పాస్టర్ ట్రైనింగ్ పొందిన వారు పాల్గొన కూడదని, ఉమ్మడి గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాల వారు మాత్రమే పాల్గొనాల్సి ఉందన్నారు. ఒకటో బహుమతి రూ.25వేలు, రెండో బహుమతి రూ.20వేలు, మూడవ బహుమతి రూ.15వేలు, నాలుగో బహుమతి రూ.10వేలు, ఐదో బహుమతి రూ.5వేలు, 6వ బహుమతి రూ.3వేలు, భోజన సౌకర్యాలు ఉంటాయన్నారు.

పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో విజ్ఞాన్స్ విద్యార్థినికి గోల్డ్ మెడల్



విద్యార్థినిని అభినందిస్తున్న వీసీ నాగభూషణ్

గుంటూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థిని ఈటూరి లక్ష్మీ వినయశ్రీ జాతీయ స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి విశేష ప్రతిభ చాటినట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో విద్యార్థినిని అభినందించారు. సీఎస్ఈ ఏఐఎంఎల్ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మీవినయశ్రీ, నవంబరు 2 నుంచి 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో పవర్ లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఫెడరేషన్ కప్ (మెన్, ఉమెన్) క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో 84 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబర్చిందని తెలిపారు. విద్యార్థిని లక్ష్మీవినయశ్రీ మాట్లాడుతూ ఏషియన్ గేమ్స్‌లో పతకం సాధించి దేశానికి గౌరవం తీసుకురావడమే లక్ష్యమని తెలిపింది.

ట్రాక్టర్ బోల్తా పడి వ్యక్తి మృతి

ప్రత్తిపాడు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ట్రాక్టర్ అదుపుతప్పి పంటకాలువలో బోల్తా పడ్డ సంఘటనలో రైతు అక్కడి క్కడే మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని పాత మల్లాయపాలెంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతమల్లాయపాలెం గ్రామానికి చెందిన ఈదర శంకర్‌రెడ్డి (45) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. శనివారం సాయంత్రం తమ పొలంలో శనగలు ఎద పెట్టేందుకు ప్రత్తిపాడులోని కోల్డ్ స్టోరేజీ నుంచి శనగల బస్తాలతో ట్రాక్టర్‌పై వస్తుండగా వాగుపై నున్న బ్రిడ్జి వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ఈ సంఘటనలో ట్రాక్టర్ కింద పడి శంకర్ రెడ్డి అక్కడికక్కడే మరణించాడు.

పంట కాల్వల ద్వారా రైతులకు నీరందించాలి

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్



మల్కాపురం వై జంక్షన్‌లో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తాడికొండ, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పంట కాల్వల ద్వారా రైతులకు సక్రమంగా నీరందించేలా ఇరిగేషన్, ఎన్ఎస్పీ కెనాల్ అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. శనివారం తాడికొండ మండల పరిషత్ కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, ఎన్ఎస్పీ కాలువ అధికారులు, పీ-4 సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంటలకు నీరు ఇబ్బందులు లేకుండా కాల్వలను శుభ్రం చేయాలని తెలిపారు. ఇరిగేషన్ చెరువులు, కాల్వలను అభివృద్ధి చేయాలని సూచించారు. నాగార్జునసాగర్ కుడి కాల్వకింద ఉన్న బండారుపల్లి మేజర్, వంకాయలపాడు మేజర్, నరుకుళ్లపాడు మేజర్ కాల్వల ద్వారా సాగునీటిని పొలాలకు అందించాలన్నారు. కొండవీటి వాగు అభివృద్ధిలో భాగంగా కట్టలు బలోపేతం చేయటానికి, గండ్లు పూడ్చటానికి కావాల్సిన నిధుల కోసం నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే గుంటూరు-రాజధాని అమరావతి ప్రధాన రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. పీ-4 సిబ్బంది సక్రమంగా పనులు నిర్వర్తించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు చేయని వారిని విధుల నుంచి తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ మెహర్‌కుమార్, ఎంపీడీవో సమతావాణి, రాష్ట్ర ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు డైరెక్టర్ యడ్లపల్లి సాంబశివరావు, నీటి సంఘం అధ్యక్షులు గుంటుపల్లి మధుసూదనరావు, సంఘం డెయిరీ డైరెక్టర్ కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

● పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం

తుళ్లూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత సమాజ శుభ్రత పాటించాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం ఆయన స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యాక్రమాన్ని మల్కాపురం గ్రామంలో నిర్వహించారు. మల్కాపురం, మందడం పాఠశాలల్లో మరుగుదొడ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. మందడం క్రీడాప్రాంగణం గడ్డితో పల్లంగా ఉండటాన్ని ఎమ్మెల్యే గుర్తించి గ్రామస్థుల సహకారంతో మెరకు వేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మాల్కాపురం గ్రామంలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. అనంతరం మల్కాపురం వై జంక్షన్‌లో స్థానికులు, కూటమి నాయకులు మహిళలు మానవహారంగా ఏర్పడ్డారు. వారితో స్వచ్ఛంద్రా, స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను ఎమ్మెల్యే చేయించారు. మందడం పాఠశాలలో క్రీడాల్లో రాణించిన బాల, బాలికలను ఎమ్మెల్యే శాలువాలు కప్పిన సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ జడ్పీ డిప్యూటీ సీఈవో సీహెచ్ కృష్ణ, తుళ్లూరు ఎంపీడీవో శిల్పా కానూరి, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది, తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు, టీడీపీ మండల అధ్యక్షుడు ధనేకుల సుబ్బారావు, జనసేన అధ్యక్షుడు యర్నగోపు నాగరాజు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య, మండల అధ్యక్షుడు నీరుకొండ లక్ష్మీ నారాయణ, పలుగ్రామాలకు చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కనులపండువగా కార్తీకమాస లక్షవత్తుల వ్రతం



శివలింగాకారంలో ఏర్పాటు చేసిన లక్షవత్తులను వెలిగిస్తున్న భక్తులు

దుగ్గిరాల, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): దుగ్గిరాలలోని శ్రీగంగాపార్వతీ సమేత శ్రీనాగేశ్వరస్వామి ఆలయంలో లక్షవత్తులు పూజా వ్రతాన్ని కనుల పండువగా శనివారం సాయంత్రం నిర్వహించారు. కార్తీకమాసం ఏకాదశి పర్వదినం కావడంతో మహిళలు, భక్తులు మహాశివునికి జరిగే అభిషేకాలను తిలకించేందుకు తరలివచ్చారు. అర్చకుడు యుగంధర్‌శర్మ నేతృత్వంలో సాయంత్రం 6 గంటల నుంచి కార్తీకమాస లక్షవత్తుల వ్రతం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక షెడ్డులో శివలింగాకారం, చుట్టూ స్వస్తిక్, ఓం రూపాల్లో ప్రమిదలను ఏర్పాటు చేశారు. ఒక్కోప్రమిదలో 365 చొప్పున లక్షవత్తులను ఏర్పాటు చేశారు. వ్రతాన్ని తిలకించిన అనంతరం లక్షవత్తులను అత్యంత భక్తి శ్రద్ధలతో వెలిగించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల శివనామస్మరణతో మార్మోగింది.

చలపతి ఫార్మసీ కళాశాలలో నేషనల్ యూత్ ఫెస్ట్ 2025



పోటీల్లో గెలుపొందిన విజేతలతో ముఖ్యఅతిథులు

తాడికొండ(లాం), నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయటానికి యూత్ ఫెస్ట్‌లు ఎంతో ఉపయోగపడుతాయని భాష్యం విద్యాసంస్థల ఫౌండర్ భాష్యం రామకృష్ణ పేర్కొన్నారు. లాం చలపతి ఫార్మసీ కళాశాలలో నేషనల్ యూత్ ఫెస్ట్ -2025 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక ప్రదర్శనలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు, విద్యార్థులలో సృజనాత్మకత, జట్టు భావన, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ వేడుక ముఖ్య భూమిక పోషిస్తుందన్నారు. ప్రిన్సిపాల్ రామారావు మాట్లాడుతూ 18 కళాశాలల నుంచి 750కు పైగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమానికి ఏఎన్‌యూ ప్రొఫెసర్ శివ రామకృష్ణ, డైరెక్టర్ అజయ్, కళాశాల ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు పాల్గొన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేసారు.

మసీదు నిర్మాణంలో ఉద్రిక్తత.. రంగంలోకి ప్రత్యేక బలగాలు



చెరువు కట్టపై అక్రమంగా నిర్మిస్తున్న మసీదు పనులను అడ్డుకుంటున్న పోలీసులు

తాడికొండ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తాడికొండ అక్కదేవత చెరువు కట్టపై అక్రమంగా నిర్మిస్తున్న మసీదు, భజన మందిర నిర్మాణ పనులపై ఉద్రికత్తలు నెలకొన్నాయి. మసీదు, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ అధికారులు చెరువు కట్టపై ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని నోటీసులిచ్చారు. నోటీసులకు స్పందించకుండా యధావిధిగా భజన మందిరం నిర్మాణ పనులు చేపట్టారు. దీనిని అసరాగా చేసుకొని ముస్లింలు మసీదును కట్టడానికి సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న అధికారులు నిర్మాణాలు చేయరాదని ఆదేశించారు. కాని నిర్మాణ పనులు నిలిపివేయకుండా కొనసాగించారు. దీంతో తాడికొండ సీఐ వాసు ముస్లింలతో మాట్లాడి నిర్మాణాలు తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే ఒక రోజు గడవక ముందే ఒక వర్గం మసీదు నిర్మాణానికి మరో మారు సిద్ధమయ్యారురు. దీంతో తహసీల్దార్ ఆదేశాలతో 145 సెక్షన్ అమలు చేస్తూ నిర్మాణాలు చేపట్టరాదని బోర్డును ఏర్పాటు చేశారు. పోలీసులు ఏర్పాటు చేసిన బోర్డును శనివారం తొలగించి నిర్మాణ పనులు చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు పనులు నిలిపివేయాలని సూచించారు. అయినా పనులు కొనసాగించారు. ఈవోపీఆర్‌డీ రమణయ్య పనులు నిలిపివేయాలని సూచించారు. పక్కన ఉన్న భజన మందిరం నిర్మాణాలు చేస్తున్నప్పుటు ఎందుకు అడ్డుకోలేదని ఆ వర్గం వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన ఈవోపీఆర్‌డీ 48 గంటల్లో భజన మందిరం నిర్మాణాలను కూల్చివేస్తానని చె ప్పారు. అయినప్పటికి వారు వినకుండా గతంలో హైకోర్టు తీర్పు ప్రకారం చెరువు కట్టపై ఉన్న సాయిబాబా మందిరం, కల్యాణ మండపంతో పాటు, సుమారు 172 ఇళ్లను కూల్చివేయాలని తీర్పు ఉందని, ముందు వాటిని కూల్చివేసిన తరువాత మసీదు వద్దకు రావాలని డిమాండ్ చేశారు. 145 సెక్షన్ అమల్లో ఉందని దానిని ఉల్లఘించి నిర్మాణాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అయినప్పటికి వారు అధికారుల మాటలు పట్టించుకోకుండా మసీదు నిర్మాణ పనులు చేపట్టారు. ఉద్రికత్త పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉండటంతో పోలీసులు ఉన్నతాధికారులకు పరిస్థితిని వివరించి ప్రత్యేక బలగాలను రంగంలోకి దించారు. దీంతో గ్రామంలో అలజడి వాతావరణం నెలకొన్నది.

కేఎల్‌యూలో పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం



పూర్వ విద్యార్థిని సత్కరిస్తున్న రిజిస్ట్రార్ సుబ్బారావు తదితరులు

తాడేపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటి పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో పలు సంస్థల్లో పలు హోదాల్లో ఉన్నటువంటి వారికి వారు సాధించిన విజయాలకు గుర్తుగా ఈ వేడుక నిర్వహించినట్టు పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్ శ్రీకావ్య తెలిపారు. ప్రతి సంవత్సరం అల్యూమ్ని అవార్డ్ ఇదే విధంగా నిర్వహించి తమ పూర్వ విద్యార్థులను సత్కరించుకుంటామని, వర్సిటి వీసీజి పార్థసారధి వర్మ, రిజిస్ట్రార్ సుబ్బారావులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పలు ఎంఎన్‌సి కంపెనీలలో వివిధ హోదాల్లో దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను చూస్తుంటే తమకు ఎంతో గర్వంగా ఉందన్నారు. అలాగే తమ పూర్వ విద్యార్థులు మరింత ఎత్తుకు ఎదిగి మరిన్ని హోదాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ శ్రీకావ్యను అభినందించారు.

పరిసరాలు శుభ్రత మనందరి బాధ్యత : ప్రిన్సిపాల్ వీరరాఘవయ్య

పెదనందిపాడు, నవంబరు15 (ఆంధ్రజ్యోతి): పరిసరాల శుభ్రత మనందరి బాధ్యతని పీఏఎస్ కళాశాల ప్రిన్సిపాల్ జి వీరరాఘవయ్య అన్నారు. స్థానిక పీఏఎస్ కళాశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వచ్ఛాంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించి, శానిటేషన్ పనులు చేపట్టారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాలు శుభ్రంగా ఉంచుదాం, మన ఆరోగ్యం మన చేతుల్లోనే, చెత్తాచెదారాలు ఎక్కడపడితే అక్కడ వేయారదు అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ అధ్యాపకులు పాతూరి శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపాల్ ప్రతాప్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కియా ఓనర్షిప్ సర్వీస్ క్యాంప్ ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డైరెక్టర్ రావెళ్ల తారక రస్య

తాడేపల్లి, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): కియా అధీకృత డీలర్ సింహ కియా తమ కొలనుకొండ షోరూం నందు ఓనర్ షిప్ సర్వీస్ క్యాంప్‌ను సింహ మోటార్స్ డైరెక్టర్ రావెళ్ల తారక రస్య శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రస్య మాట్లాడుతూ నేటి నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ క్యాంప్‌లో కస్టమర్ల కోసం కారు బాడీ వాష్, కారు కేర్ సర్వీస్‌లో 20శాతం తగ్గింపు, కాంప్లిమెంటరీ వెహికల్ హెల్త్ చెకప్, యాక్సెసరీస్‌లో 10 శాతం తగ్గింపు, కారు ఎక్స్ఛేంజ్ ఉచిత ఎవాల్యూవేషన్ వంటి పలు రకాల ఆఫర్స్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సదుపాయాలను కియా కస్టమర్లు సద్వినియోగించుకోవాలని కోరారు. వివరాలకు 7799930933/ 7799981509 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఎల్‌వోసీ చెక్కుల అందజేత



ఎల్‌వోసీ చెక్కులను అందజేస్తున్న వల్లభనేని వెంకట్రావు

తాడేపల్లి టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో టీడీపీ పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు శనివారం పట్టణంలో ఎల్‌వోసీ చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తాడేపల్లి 13వ వార్డుకు చెందిన వడ్ల హుస్సేన్ పీరాకు రూ.1,50,906లు, 17వ వార్డుకు చెందిన కోరుకొండ చైతన్యపాత్రకు రూ.40,360లు, 18వ వార్డుకు చెందిన మోకా దుర్గా ప్రసాద్‌కు రూ.31,759లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదలైన నగదుకు సంబంధించి ఎల్‌వోసీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వల్లభనేని వెంకట్రావు, ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, కాటాబత్తిన నిర్మల, తాడిబోయిన భాస్కర్, ఉయ్యాల శ్రీనివాసరావు, షేక్ సైదా, కొయ్యగూర మల్లేశ్వరరావు, తురకా దుర్గారావు, చింకా శ్రీనివాసరావు, బుర్రముక్కు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి బస్సు సర్వీసు ప్రారంభం



తిరుపతికి బస్సు సర్వీసును ప్రారంభించిన ఆర్టీసీ అధికారులు, సిబ్బంది

మంగళగిరి సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మంగళగిరి ఆర్టీసీ బస్టాండు నుంచి తిరుపతికి సూపర్‌లగ్జరీ సర్వీసు శనివారం నుంచి ప్రారంభమైంది. ఆర్టీసీ అధికారులు, సిబ్బంది బస్సు సర్వీసును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సర్వీసు ప్రతిరోజు రాత్రి 8:15 గంటలకు మంగళగిరి నుంచి గుంటూరు, ఒంగోలు, నెల్లూరు మీదుగా ఉదయం 5:45 గంటలకు తిరుపతికి చేరుకుని, తిరిగి అదే బస్సు ఉదయం 8:15 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి సాయంత్రం 6:25 గంటలకు మంగళగిరి చేరుకుంటుందని అధికారులు తెలిపారు.

శివాలయంలో శివనామ అర్థ ఏకాహం



అర్థ ఏకాహం పూజల్లో పాల్గొన్న మన్నెం రమేష్ దంపతులు, భక్తులు

మంగళగిరి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం సందర్భంగా మంగళగిరి శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శివ భక్త బృందం ఆధ్వర్యాన శనివారం సాయంత్రం 28వ శివనామ అర్థ ఏకాహం భజన కీర్తనలు ప్రారంభించారు. మార్కెట్ యార్డు మాజీ వైస్‌చైర్మన్ మన్నెం రమేష్‌బాబు, అనిత దంపతులు స్వామి వారి అఖండ దీపాన్ని వెలిగించి భజనలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్టుబోర్డు చైర్మన్ బోగి కోటేశ్వరరావు, గోవాడ రవి, భక్త బృందం ప్రతినిధులు నాగమయ్య, శివప్రసాద్, గోపాలకృష్ణ, గోవింద, శివమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన ప్రతినిధులకు సన్మానం

తాడేపల్లి, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తాడేపల్లి బ్రహ్మానందపురం 8వ వార్డు నందు ఆంధ్రప్రదేశ్ మైనార్టి ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన ఎండి ఇబ్రహీంను, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నికైన తాడేపల్లి పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గుద్దంటి నాగేశ్వరరావును, టిడిపి తాడేపల్లి పట్టణ బీసీ సెల్ కార్యదర్శిగా ఎన్నికైన గండికోట నరసింహారావులను శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడుగా వ్యవహరించిన కంచర్ల శివప్రసాదరావు మాట్లాడుతూ పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి వాటంతట అవే పదవులు వస్తాయని, దానికి ఉదాహరణే ఈ సన్మాన గ్రహీతులని కొనియాడారు. వారిని సత్కరించడం నా భాగ్యంగా భావిస్తున్నానని తెలిపారు.

విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదం

● పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన ఎంపీపీ జబీన్



పుస్తకప్రదర్శనలో పాల్గొన్న దుగ్గిరాల హైస్కూల్ విద్యార్థినులు

దుగ్గిరాల, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): విజ్ఞానసముపార్జనకు నెలవైన గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగించుకోవాలని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండోరోజైన శనివారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. తొలుత పుస్తకప్రదర్శన కార్యక్రమానికి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించిన ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతశిఖరాలు అధిరోహించేందుకుగానూ పుస్తకజ్ఞానం దోహదం చేస్తుందని, నిత్యం గ్రంథాలయాలకు వెళ్లి పుస్తకపఠనం చేయడం అలవర్చుకోవాలన్నారు. ప్రొఫెసర్ బీ. లలితానంద, ఇన్‌చార్జి లైబ్రేరియన్ బీ.జ్యోతి గద్దె రవీంద్ర, అత్తోట ధనుంజయ, అన్నాబత్తుని భూషణం, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

● తాడేపల్లి టౌన్: తాడేపల్లి శాఖా గ్రంథాలయంలో వారోత్సవాల సందర్భంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శ్రీభగవాన్, రవీంద్రభారతి విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం "విద్యార్థులు-గ్రంథాలయాలు" అనే అంశం మీద జూనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

● మంగళగిరి సిటీ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నూతక్కి శాఖా గ్రంథాలయంలో శనివారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.నరసింహారావు, శానిటరీ సూపర్‌వైజర్ అంజిబాబు, పాఠశాల కమిటీ సభ్యులు టీ.సత్య నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రంథాలయ వారోత్సవాల రెండో రోజు మంగళగిరి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు.

పుస్తక పఠనం అలవరుచుకోవాలి : ఎంఈవో కెన్నడీ

కాకుమాను : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచే పుస్తక పఠనం అలవరుచుకోవాలని ఎంఈవో కేఎఫ్ కెన్నడీ అన్నారు. కాకుమాను శాఖా గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు పుస్తక ప్రదర్శన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ అధికారి జోగి మోహనరావు క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం అంకారావు, అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

● ఫిరంగిపురం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా పుస్తక పఠన ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి దుర్గారెడ్డి పాల్గొన్నారు.

● తుళ్లూరు: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక పదర్శన, పఠనం నిర్వహించారు. విద్యార్థులు పాల్గొని పుస్తక పఠనం చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి భాగ్యలత, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యయురాలు నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ఆర్వీఆర్ జేసీ విద్యార్థుల సత్తా



ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో రాయపాటి గోపాలకృష్ణ తదితరులు

గుంటూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రముఖ అక్సెయగ్రేడ్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో చౌడవరంలోని ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 77 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, రాయపాటి గోపాలకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులు బిజినెస్ డెవలప్‌మెంట్ అసోసియేట్ హోదాలో పనిచేస్తారని, ఇంటర్న్‌షిప్ సమయంలో నెలకు రూ.18,000 స్టైఫండ్ సంస్థ ఇస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, వివిధ విభాగాల హెచ్‌వోడీలు అభినందించారు.

పాఠశాల అభివృద్ధికి ఆళ్ల వెంకట్ కృషి అభినందనీయం

ఎంఈవో రమేష్‌బాబు



పవాసాంధ్రుడు ఆళ్ల వెంకట్‌ను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థి సంఘ నాయకులు

పెదనందిపాడు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పాఠశాల అభివృద్ధికి ప్రవాసాంధ్రుడు, ఎన్నారై టీడీపీ లాస్ ఏంజెల్స్ అధ్యక్షుడు ఆళ్ల వెంకట్ కృషి అభినందనీయమని మండల విద్యాశాఖాధికారి రమేష్‌బాబు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం పూర్వపు విద్యార్థి సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఆళ్ల వెంకట్, వారి బృందం శేషమాధవ్, తోటకూర శ్రావణశ్రీనివాసులు గతేడాది నుంచి పాఠశాలలో వాలంటీర్‌లను నియమించి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహిస్తూ వారి ఉన్నతికి తోడ్పడుతున్నారన్నారు. అనంతరం ఆళ్ల వెంకట్‌ను పూర్వ విద్యార్థి సంఘ నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థి సంఘ కార్యదర్శి గుంటుపల్లి అప్పారావు, ఉపాధ్యక్షుడు రావి శివరామకృష్ణయ్య, కోశాధికారి మక్కెన జవహర్‌రాణి, సభ్యులు ఈదర హనుమంతరావు, కూనిశెట్టి సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ విజిలెన్స్ అధికారుల సోదాలు

కాకుమాను, నబంబరు 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్‌శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు ఆ శాఖ డీఈఈ (పొన్నూరు) వెంకటేశ్వరరావు తెలిపారు. గుంటూరు పర్యవేక్షక ఇంజనీర్ రమేష్ ఆధ్వర్యంలో బోడిపాలెం, గరికపాడు, గార్లపాడు, కొమ్మూరు, కొండపాటూరు, గ్రామాల్లో 38 బృందాలుగా ఏర్పడి 114 మంది సిబ్బంది 3003 సర్వీస్ మీటర్‌లను తనిఖీ చేసినట్లు వెల్లడించారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న ఇద్దరికి రూ.10 వేలు, అదనపు లోడ్ వినియోగిస్తున్న 44 మంది పై రూ.1,95,200 మొత్తంగా 46 మంది పై కేసులు నమోదు చేసి అపరాధరుసుము రూ.2,05,200 విధించిటనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకుమాను ఏఈ పఠాన్ మౌలాలిఖాన్, తదితరులు పాల్గొన్నారు. ఈ దాడుల్లో డీపీఈ (విజిలెన్స్) డీఈఈ మల్లిఖార్జునరావు, రవికుమార్, శ్రీనివాసరావు, ఏఈ పఠాన్ మౌలాలిఖాన్, కోటేశ్వరరావు, సతీష్‌కుమార్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఎస్ఈ(గుంటూరు) రమేష్ మాట్లాడుతూ వోల్టేజ్ సమస్య ఉన్నట్లయితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

ఎండీఎం పథక కార్మికురాలికి న్యాయం చేయాలి

గుంటూరు(తూర్పు), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): విధుల్లో భాగంగా కుక్కర్ పేలి తీవ్ర గాయాలైన ఫిరంగిపురం మండలం, అమీనాబాద్‌లో మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు మొవ్వ శాంతికి న్యాయం చేయాలని మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షుడు దండా లక్ష్మీ నారాయణ, నాయకుడు కిన్నెర్ డిమాండ్ చేశారు. జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్న ఆమెను పరామర్శించారు. ఘటన జరిగి వారం రోజులు గడిచినా అధికారులు, పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి రూ.2లక్షలు ఆర్థికసాయం, మెరుగైనవైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

చినరావూరులో బోద వ్యాధిపై సర్వే

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): చినరావూరు ప్రాంతంలో శనివారం బోధ వ్యాధిపై సర్వే నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జిల్లా మలేరియా అధికారి మురళీకృష్ణ సర్వేలో పాల్గొన్నారు. రాత్రి సమయంలో 305 మంది నుంచి రక్తపూతలు సేకరించారు. ఇంటి పరిసరాల్లో ఉండే మురుగునీటిలో గుడ్లు పెట్టే క్యూలెక్స్ దోమ కాటు వేస్తే ఈ వ్యాధి సోకుతుందని, కళ్లవాపు, జ్వరం, గజ్జల్లో బిళ్లలు, చర్మంపై ఎదురు పాములాంటి చారల వంటి లక్షణాలు ఉంటే వెంటనే పాత ప్రభుత్వ వైద్యశాలలోని కేంద్రాన్ని సంప్రదించాలన్నారు. దోమలు లేకుండా ప్రతి ఇంటి వద్ద శుభ్రత పాటించాలని సూచించారు. ప్రభాకరరెడ్డి, రవికుమార్, శివగణేష్, బాలచంద్రమౌళి, ఉమాకాంత్ పాల్గొన్నారు.

బాలల హక్కులను పరిరక్షించాలి

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బాలల హక్కులను పరిరక్షించాలని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కో-ఆర్డినేటర్ చిన్నప్ప కోరారు. రూరల్ మండలం అంగలకుదురు హైస్కూల్‌లో శనివారం బాలల హక్కుల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెచ్‌ఎం అనూరాధ, రజని పాల్గొన్నారు.

నేడు కాపు సంఘ కార్తిక వనసమారాధన

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డులో కాపు సంఘ కార్తిక వనసమారాధన జరుగుతుందని సంఘ సభ్యులు తెలిపారు. వన సమారాధన కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. డివిజన్‌లోని కాపు సోదరులంతా హాజరు కావాలని సంఘ నాయకులు తోటకూర వెంకటరమణరావు, గౌరీశంకర్, రాంబాబు, శ్రీనివాసు, సుబ్రహ్మణ్యం, యశ్వంత్ తదితరులు కోరారు.

ఏఎస్ఎన్ ఫార్మసీ విద్యార్థుల సేవా కార్యక్రమాలు

తెనాలి అర్బన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం పెదరావూరు, బుర్రిపాలెం గ్రామాల్లో ఏఎస్ఎన్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన శిబిరాలు శనివారం ముగిశాయి. ఎన్ఎస్ఎస్ క్యాడెట్లు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం, లైబ్రరీలో పుస్తకాలు అమర్చడం, మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించడం, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గ్రామస్థులను చైతన్యపరచడం, ఆర్గానిక్ పంటలపై అవగాహన తదితర కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌లు రమాదేవి, విజయలక్ష్మిలను సన్మానించారు. జ్యోతిబసు, అధ్యాపకులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో 108మందికి ఉద్యోగాలు

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తెనాలి ఐటీఐలో శనివారం నిర్వహించిన జాబ్‌మేళాలో 108 మందికి ఉద్యోగాలు లభించాయి. నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 150మంది నిరుద్యోగ యువకులు హాజరయ్యారు. పలువురు కంపెనీల ప్రతినిధులు సర్టిఫికెట్లు పరిశీలించి వివిధ అంశాలపై మౌఖిక పరీక్ష నిర్వహించి ఎంపికచేశారు. 30మందికి అక్కడికక్కడే నియామకపత్రాలు అందజేశారు. ప్రిన్సిపల్ చినవెంకటేశ్వర్లు, కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు కొలకలూరులో రామచంద్రమిషన్ వార్షికోత్సవం

తెనాలి అర్బన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): రూరల్ మండలం కొలకలూరులో రామచంద్ర మిషన్ వార్షికోత్సవం ఆదివారం జరుగుతుందని కో-ఆర్డినేటర్ గోపాలకృష్ణ తెలిపారు. 1200మంది యోగ సాధకులతో ధ్యానం, యోగ, సత్సంగాలు జరుగుతాయని చెప్పారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు నిర్వీర్యం

పొన్నూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నిటిని నిర్వీర్యం చేస్తున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అందే దిలీప్ ఆరోపించారు. మండలంలోని కసుక్రరులో శనివారం విలేకర్ల సమావేశంలో దిలీప్ మాట్లాడుతూ, బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికలు జరిగిన తీరు అనేక అనుమానాలకు తావిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్‌కు దూరమైన వారంతా ఒక తాటిపైకి రాగలిగితేనే దేశంలో పేద, బడుగు, బలహీన వర్గాలకు మనుగడ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సజ్జా కృష్ణబాబు, చెన్నుపల్లి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వంలో భాగస్వాములు కావాలి

పొన్నూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): త్వరలో ప్రారంభం కానున్న 5వ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆ పార్టీ సమన్వయకర్త వడ్రాణం మార్కండేయ బాబు పిలుపునిచ్చారు. మండలంలోని దండమూడి, ఆరెమండ గ్రామాల్లో శనివారం జనసేన కార్యకర్తల సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా క్రియాశీలక సభ్యత్వ నమోదుపై కార్యకర్తలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి అప్పారావు, దేశంశెట్టి సూర్య, గంధం సురేంద్ర, నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు తప్పనిసరిగా పొందాలి

పొన్నూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులు తప్పనిసరిగా తీసుకోవాలని తహసీల్దార్ జియావుల్ హక్ శనివారం తెలిపారు. కుటుంబ రేషన్‌కార్డు స్థానంలో నూతనంగా స్మార్ట్ రైస్ కార్డులను ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి సచివాలయాలు రేషన్‌షాపుల ద్వారా ఈ పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. కానీ ఇంకా కొంత మంది కార్డుదారులు స్మార్ట్ రేషన్ కార్డులను తీసుకోలేదని ఈ నెలాఖరులోగా సంబంధిత సచివాలయాల్లో కానీ వీఆర్వోలనుగాని సంప్రదించి కార్డులు పొందాలని సూచించారు. మిగిలిన వారు ఈ నెలాఖరులోపు కార్డులు తీసుకోవాలని లేని పక్షంలో ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు బాధ్యులవుతారని తహసీల్దార్ జియావుల్ హక్ తెలిపారు.

పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరం

● మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు

తెనాలి అర్బన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దూరమవుతాయని మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు అన్నారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని శనివారం జెఎంజే కళాశాలలో నిర్వహించారు. విద్యార్థులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వం ప్రతి నెలా చేపట్టే ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు. ఇంటితో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్, అధ్యాపకులు పాల్గొన్నారు.



తెనాలి:స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న కమిషనర్, అధ్యాపకులు, విద్యార్థులు



పొన్నూరు: సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు

హోం కంపోస్టు పరిశీలన

పట్టణంలోని పలు అపార్ట్‌మెంట్‌లలో నిర్వహిస్తున్న హోం కంపోస్టును మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు శనివారం పరిశీలించారు. వ్యర్థాల నియంత్రణకు తడి వ్యర్థాలను ఇళ్లల్లోనే హోం కంపోస్టుగా తయారు చేసుకునే విధానాన్ని ప్రవేశపెట్టి ఇందు కోసం ప్లాస్టిక్ బిన్‌లను పంపిణీ చేశారు. ఈ డబ్బాలలో ప్రతి రోజు తడి వ్యర్థాలు వేసి కొబ్బరి పొట్టు కలిపితే కంపోస్టు తయారవుతుందని, దానిని మొక్కలకు ఎరువుగా వినియోగించుకోవాలన్నారు. 4, 5, 6, 9 డివిజన్‌లలో పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. హెల్త్ ఆఫీసర్ యేసుబాబు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

● చేబ్రోలు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా చేబ్రోలులో శనివారం పరిశుభ్రత ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్వో కార్యాలయం నుంచి తాహసీల్దార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల్లో సాగింది. పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కొంత సమయం కేటాయిస్తానని, స్వచ్ఛతా కార్యక్రమంలో శ్రమదానం చేసి శుభ్రమైన ఆంధ్రప్రదేశ్ సాధనకు కట్టుబడి ఉంటానని ప్రజలందరి చేత ప్రమాణం చేయించారు. పరిసరాల పరిశుభ్రత, బహిరంగ మల విసర్జన నిర్మూలన గురించి ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్యలక్ష్యమని తహసీల్దార్ తెలిపారు. పరిశుభ్రత చేబ్రోలును నిర్మించడంలో భాగంగా ఈ ర్యాలీని నిర్వహించినట్లు ఆయన చెప్పారు.

● పొన్నూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను ఎదుర్కోవచ్చని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు అన్నారు. పొన్నూరు పట్టణంలోని నేతాజీ నగర్, మున్సిపల్ హై స్కూల్లో శనివారం వ్యక్తిగత, సమాజ పరిశుభ్రత అనే అంశంలో స్వచ్ఛాంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చేతులు పరిశుభ్రం చేసుకోవడం, మరుగుదొడ్లు వినియోగించడం, బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన నిషేదం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పొన్నూరు పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన రహిత పట్టణంగా తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పట్టణాన్ని స్వచ్ఛ పొన్నూరుగా తీర్చిదిద్దేందుకు విద్యార్థులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, విద్యాశాఖ అధికారులతో పాటు కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కృష్ణ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అభిమానులు

జేమ్స్‌బాండ్ చిత్రాలంటే కృష్ణనే గుర్తొస్తారు..

తెనాలి అర్బన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): జేమ్స్‌బాండ్ చిత్రాలంటే సినీ నటుడు ఘట్టమనేని కృష్ణ గుర్తుకువస్తారని పట్టణ టీడీపీ మాజీ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ అన్నారు. శనివారం కృష్ణ వర్ధంతి సందర్భంగా విజయవాడ రోడ్డులో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ ఆశ్రమంలో అల్పాహారం, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అభిమానుల మనస్సులో కృష్ణ ఎల్లప్పుడూ ఉంటారని, తెలుగు చిత్ర పరిశ్రమకు అంతర్జాతీయ స్థాయికి తెచ్చారని చెప్పారు. మాటల రచయిత బుర్రా సాయిమాధవ్ మాట్లాడుతూ, తెనాలి గడ్డ ప్రముఖ కళాకారులకు పుట్టినిల్లని, కృష్ణ వారసుడిగా మహేష్‌బాబు సినీ రంగంలో గొప్పస్థానం సాధించారన్నారు. కాళిదాసు సత్యం, జాకీర్, కిషోర్, వాసుదేవనాయుడు, ప్రతాప్, సంపత్, మురళి, పెదబాబు, రామలింగాచారి పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సామూహిక వ్రతాలు

పొన్నూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో శ్రీ వీరాంజనేయ స్వామి, శ్రీ సహస్రలింగేశ్వరస్వామి ఆలయంలో శనివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రమా సమేత శ్రీ సత్యనారాయణ స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులను ప్రతిష్ఠించారు. అర్చక స్వాములు భక్త దంపతుల చేత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను ఆచరింప చేశారు. ఈ వ్రతాల్లో పొన్నూరు పరిసర ప్రాంతాలకు చెందిన 122 మంది భక్త దంపతులు పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణ సమారాధన నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ ఈవో గద్దె వెంకట అమర్నాథ్ ఆలయ పాలక మండలి ఛైర్మన్ జీఎంఎస్ గుప్తా, పాలకవర్గ సభ్యులు, తదితరులు పర్యవేక్షించారు.



సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలకు హాజరైన భక్తులు

బీపీఎస్‌కు దరఖాస్తు చేసుకోవాలి

పొన్నూరు, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవన యజమానులు బిల్డింగ్ పీనలైజేషన్ స్కీంకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు శనివారం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఆగస్టు 31వ తేదీలోగా నిర్మించిన భవనాలు యజమానులు రూ.పది వేల అపరాధ రుసుముగా చెల్లించి దరఖాస్తులు అందజేయాలని సూచించారు. బీపీఎస్ వెబ్‌సైట్‌లో ధ్రువీకరణ పత్రాలు, సంబంధిత దస్తావేజులతో దరఖాస్తులను నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. తదుపరి విచారణ అనంతరం నిర్దేశిత రుసుములు చెల్లించాలని తెలిపారు. నవంబర్ 12వ తేదీ నుంచి 120 రోజుల్లోగా బిల్డింగ్ పీనలైజేష్ స్కీంకు దరఖాస్తులు ఆమోదించాలని తెలిపారు. నివాస భవనాల ఎత్తు 18 మీటర్లు, వాణిజ్య భవనాల ఎత్తు 15 మీటర్లు దాటితే ఫైర్ డిపార్ట్మెంట్ ఎన్వోసీ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది ఆగస్టు 30 తరువాత నిర్మించిన భవనాలకు ఈ అవకాశం లేదన్నారు. శనివారం పొన్నూరు పట్టణంలోని భావనారాయణపేట, 24వ వార్డుల్లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాల నిర్మాణాన్ని అడ్డుకున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు తెలిపారు.

హిందువులు ఐక్యంగా ఉండాలి

తెనాలి క్రైం, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): హిందువులందరూ కులబేధాలు లేకుండా ఐక్యంగా మెలగాలని శరణగతి ఘోష్ఠి పీఠాధిపతులు శ్రీనరేంద్ర రామానుజ దాసస్వామిజీ తెలిపారు. శనివారం తెనాలిలో హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన హిందూ మహిళా దీపోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 1008 మంది మహిళలు దీపాలతో నగర ఉత్సవం నిర్వహించారు. కార్తిక మాసంలో చేసే దీపారాధన పుణ్యఫల ప్రదమని వివరించారు. సనాతన హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శ్రీనివాస రెడ్డి, మారుతీరామ్, కనకదుర్గ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలు

కొల్లిపర: వల్లభాపురం శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనలో పాల్గొన్న గ్రంథాలయ అధికారులు, గ్రామపెద్దలు





తెనాలిలో పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తున్న రాంచంద్

తెనాలి అర్బన్, నవంబరు 15(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎఎస్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్ చెప్పారు. నెహ్రూరోడ్డులోని శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. ఎంతోమంది నిరుద్యోగులు గ్రంథాలయాన్ని వినియోగించుకొని ఉద్యోగాలు సాధించారని, ఇందుకు తెనాలి గ్రంథాలయం నిదర్శనమన్నారు. అయినాల మల్లేశ్వరరావు, ఇన్‌చార్జి లైబ్రేరియన్ లావణ్యసుధ పాల్గొన్నారు.

● రూరల్ మండలం కొలకలూరు గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను హెచ్‌ఎం నాగేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థులకు వ్యాసరచనపోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి సుబ్బారావు పర్యవేక్షించారు.

● కొత్తపేటలోని మహిళా బాలల గ్రంథాలయంలో పుస్తకప్రదర్శనను ఎంపీడీవో అత్తోట దీప్తి ప్రారంభించారు. విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మహనీయుల జీవిత గాథలు విద్యార్థులు తెలుసుకోవాలని, ప్రతిరోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకుంటే విజ్ఞానం పెరుగుతుందన్నారు. లైబ్రేరియన్ కె.సుజాత, బాలచంద్రమౌళి, శ్రీదేవి, వెంకటేశ్వరరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

● కొల్లిపర: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండలంలోని వల్లభాపురం, మున్నంగి, తూములూరు, కొల్లిపరశాఖా గ్రంథాలయాల్లో శనివారం పుస్తక ప్రదర్శనను నిర్వహించారు. లైబ్రరియన్‌లు నాగసాంబశివనాయక్, జ్యోతి, సత్యమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పుస్తక ప్రదర్శనలో విద్యార్థులు, పాఠకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వల్లభాపురంలో జరిగిన సమావేశంలో ఉపసర్పంచ్ అవుతు పోతిరెడ్డి మాట్లాడుతూ, సమాజమనుగడకు, దేశభవిష్యత్తుకు గ్రంథాలయాల అభివృద్ధి అవసరమన్నారు. మనిషికి ఒక పుస్తకం, ఊరికోక గ్రంథాలయం అవసరమని చెప్పారు. విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను గ్రంథాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయుడు రవికిషోర్, రాము, గ్రామ పెద్దలు ఆరిగ కోటిరెడ్డి, భీమవరపు సాంబిరెడ్డి, మర్రెడ్డి బ్రహ్మరెడ్డి, మోహన్‌రెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● చేబ్రోలు చేబ్రోలు శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో శనివారం అన్నపూర్ణ సత్రం విద్యార్థులు, పాఠకులతో కలిసి పుస్తక ప్రదర్శన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. లైబ్రరీలో అందుబాటులో ఉన్న వివిధ విభాగాల పుస్తకాలు, సభ్యత్వ ప్రయోజనాలు, పుస్తకపఠన ఆవశ్యకత గురించి లైబ్రేరియన్ వివరిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. తరువాత విద్యార్థులకు మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు. అనంతరం వారోత్సవాల సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అన్నపూర్ణ సత్రం ఉపాధ్యాయుడు టి.శ్రీనివాసరావు, లైబ్రేరియన్ వి.పరమేశ్వరి, జి.శ్రీదేవి, పాఠకులు పాల్గొన్నారు.

పశు పోషణలో మెలకువలు పాటించాలి

పొన్నూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): పశు పోషణలో రైతులు మెళకువలు పాటించాలని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో శనివారం ఆత్మ ప్రాజెక్టు పశుసంవర్ధక శాఖ సహకారంతో పశు వైద్యశాలలో పాడి పశువుల పెంపకం, యాజమాన్యం, లింగ నిర్ధారిత వీర్యం అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పీడీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాడి పశువుల పెంపకంలో మెళకువలు పాటించడం ద్వారా అధిక పాల దిగుబడి సాధించవచ్చు అన్నారు. దూడ పుట్టిన వెంటనే తగినంతగా ముర్రు పాలు తాగించడం, వ్యాధులు రాకుండా పుట్టిన 15 రోజుల నుంచి క్రమం తప్పకుండా వైద్యుల సలహా మేరకు నట్టల నివారణ మందులు వాడటం, పశువు ఎద లక్షణాలను గమనించి సరైన సమయంలో ఇంజక్షన్లు చేయించాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన లింగ నిర్ధారిత వీర్యం ట్రిబుల్ ఎక్స్ సెవెన్ వినియోగించడం ద్వారా కేవలం ఆడ దూడలు మాత్రమే పుట్టేటటువంటి అవకాశం ఉంటుందన్నారు. రైతులు ప్రధానమంత్రి కిసాన్ యోజన కార్యక్రమం ద్వారా అమలు చేస్తున్న మినీ గోకులం షెడ్లు పశుగ్రాసాల సాగు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ వి.రామకోటేశ్వరి, బ్రాహ్మణ కోడూరు పశువైద్యశాల డాక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, పశు వైద్యులు డాక్టర్ యాస్మిన్, డాక్టర్ ఉష, డాక్టర్ శైలజ, గ్రామ సర్పంచ్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

ఏఎన్‌యూ, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలను శనివారం ఘనంగా ప్రారంభించారు. రెక్టార్ ఆచార్య శివరామ్ ప్రసాద్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, పుస్తకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పుస్తక పఠనంతో ప్రపంచాన్ని గెలవచ్చన్నారు. ఈ వారోత్సవాలకు లైబ్రేరియన్ వెంకటరావు అధ్యక్షత వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు సమస్యలుంటే నేరుగా కలిసి పరిష్కరించుకోవాలని తెలిపారు. పుస్తకాల విషయంలో తమ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ సిబ్బంది రఘు, శివ ఏసుబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో విజ్ఞాన్స్ విద్యార్థినికి గోల్డ్ మెడల్

గుంటూరు(విద్య), నవంబరు 15(ఆంధ్రజ్యోతి): స్థానిక వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకి విద్యార్థిని ఈటూరి లక్ష్మీ వినయశ్రీ జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి విశేష ప్రతిభ చాటినట్లు వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో విద్యార్థినిని అభినందించారు. సీఎస్ఈ ఏఐఎంఎల్ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మీ వినయశ్రీ నవంబరు 2 నుంచి 6 వరకు హిమాచల్ ప్రదేశ్‌లో జరిగిన ఫెడరేషన్ కప్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో 84 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబర్చిందని తెలిపారు. విద్యార్థిని ఈటూరి లక్ష్మీవినయశ్రీ మాట్లాడుతూ, ఆసియన్ గేమ్స్‌లో పతకం సాధించి దేశానికి గౌరవం తీసుకురావడమే లక్ష్యమని తెలిపింది.



విద్యార్థినిని అభినందిస్తున్న వీసీ ఆచార్య నాగభూషణ్ తదితరులు

తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన ఎన్టీఆర్

● విగ్రహావిష్కరణ సభలో ఎమ్మెల్సీ ఆలపాటి



ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): తెలుగువారి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన రాకతో రాజకీయాల్లో నూతన శకం ఆరంభమైందని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. చినరావూరు రావిచెట్టు సెంటర్‌లో ఏర్పాటుచేసిన విగ్రహాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతో పాటు రాజకీయ నాయకులు, ప్రజల ముందుకు రావడం ఆయనతోనే మొదలైందన్నారు. సమాజాన్ని దేవాలయంగా భావించి సేవలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి సులోచన, రాఘవరావు, రవీంద్రనాథ్, వెంకటేశ్వరరావు, సుజాత, పద్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలు అధికారుల దృష్టికి తేవాలి

● డీఎల్‌పీవో స్వరూపరాణి



సిరిపురం గ్రామసభలో మాట్లాడుతున్న డీఎల్‌పీవో స్వరూపరాణి

కొల్లిపర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): భూ సమస్యలుంటే గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకురావాలని డీఎల్‌పీవో స్వరూపరాణి అన్నారు. శనివారం మండల పరిధిలోని సిరిపురం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు ఇళ్ల, స్థలాలు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే ప్రక్రియలో భాగంగా ప్రత్యేక గ్రామ సభ నిర్వహించారు. ఆస్తుల విషయంలో ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలని అధికారులు అడగటంతో గ్రామస్తులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కారించడమే గ్రామసభ ముఖ్య ఉద్దేశమన్నారు. గ్రామీణ ప్రజల ఆస్తుల సంరక్షణకు స్వామిత్వ పథకం దోహదపడుతుందన్నారు. గ్రామ సభలో ఇన్‌చార్జి ఎంపీడీవో భార్గవ్, వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

గణపతికి లక్ష గరిక పూజ

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): కన్యకా పరమేశ్వరి దేవాలయ గీతా మందిరంలో శనివారం గణపతికి లక్ష గరిక పూజ చేశారు. పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానందసరస్వతి బాలస్వామి ఆధ్వర్యంలో జరిగిన పూజలో పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. శ్రీ సాలిగ్రామం మఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్తీక ఏకాదశి పురస్కరించుకుని పూజా కార్యక్రమం నిర్వహించారు. ముద్దాభక్తుని రమణయ్య, రామకృష్ణ, రాజేశ్వరరావు, పెనుగొండ ప్రమీలారాణి, మాణిక్యరావు, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.



గణపతికి గరికపూజ చేస్తున్న బాలస్వామి

బ్యాంకు రుణాలను సక్రమంగా చెల్లించాలి

● డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి

కొల్లిపర, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను సక్రమంగా చెల్లించాలని డీఆర్‌డీఏ ఏపీఎం రమాదేవి అన్నారు. శనివారం స్థానిక స్త్రీశక్తి భవనంలో డ్వాక్రా మహిళలతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. పొదుపుపై, బ్యాంకు రుణాలపై స్వయంసహాయక సంఘాల సభ్యులకు తగిన సూచనలిచ్చారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ, డ్వాక్రా గ్రూపు సభ్యులు పొదుపును సక్రమంగా చేసుకుంటే అధికంగా రుణాన్ని పొందటానికి అవకాశం ఉందన్నారు. ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు మాత్రమే బ్యాంకు రుణాలను వినియోగించాలన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు ప్రతి నెలా సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం వల్ల సంఘాలు మరింత బలోపేతం అవటానికి అవకాశం ఉందన్నారు. సమావేశంలో సీసీలు విజయకుమార్, మధు, ఎంఎస్‌ఏ సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏకాదశి పూజలు

తెనాలి అర్బన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): రామలింగేశ్వరపేటలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి పూజలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి రూపాన్ని, స్వామి వారి శివలింగాకృతి, నందీశ్వరుని రూపాలను ముగ్గులతో, పూలతో చిత్రీకరించారు. కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాఘవేంద్ర శివప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మాస శివరాత్రి అభిషేకాలు, కుంకుమ పూజలు 21న అన్నాభిషేకం జరుగుతాయని ఈవో హరిప్రసాద్ తెలిపారు.



శివలింగాకృతిలో పూల అలంకరణ

భక్తి శ్రద్ధలతో కార్తిక దీపోత్సవం

పొన్నూరు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామస్వామి ఆలయంలో శనివారం కర్పూర జ్యోతి ప్రజ్వలను కార్యక్రమం భక్తి శ్రద్ధలతో జరిగింది. కార్తిక మాస ఏకాదశ పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో కర్పూర జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఆలయ నిర్వాహకులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రహదారుల్లో మహిళలు వివిధ ఆకృతుల్లో సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా వివిధ రంగవల్లులను తీర్చిదిద్ది పుష్పాలంకరణ చేశారు. రాత్రికి రంగవల్లుల్లో దీపోత్సవాలు నిర్వహించారు. అనంతరం కర్పూర జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం జరిగింది. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బాలకోటేశ్వరస్వామి ఆలయంలో సామూహిక వ్రతం

చేబ్రోలు, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం వడ్లమూడి క్వారీ వద్ద ఉన్న శ్రీ బాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం కార్తిక బహుళ ఏకాదశి సందర్భంగా ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. ఈ వ్రతంలో సుమారు 500మంది దంపతులు పాల్గొన్నారు. దేవదాయశాఖ, దాతల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. తరువాత అన్నసంతర్పణ జరిగింది. ఈవో బి.నరసింహారావు పాల్గొన్నారు.